అక్షర ఆయుధం

AKSHARA AAYUDHAM NEWS

కేంద్ర ప్రభుత్వంచే గుర్తింపు పొందిన జాతీయ తెలుగు దినపత్రిక | మేనేజింగ్ డైరెక్టర్ :- పి. అఖిలేష్ రెడ్డి | Reg.No :- U58132AP2026PTC123706

10 / 09/ 2026 | విలేకరులు కావలెను... సంప్రదించండి :- 9494773805



జగన్‌పై తీవ్ర వ్యాఖ్యలు

ప్రతీకారం వద్ధు
సహనమే నా బలం

- ప్రతీకారం తీర్చుకోవాలంటే జగన్‌ను అరెస్ట్ చేయడానికి ఒక్క నిమిషం చాలని చంద్రబాబు అన్నారు.
- గత ప్రభుత్వ హయాంలో తనను అన్యాయంగా అరెస్ట్ చేసి జైలుకు పంపారని ఆయన గుర్తుచేశారు.
- అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా తాను కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడలేదని సీఎం స్పష్టం చేశారు.
- తెలుగు జాతి, పేద ప్రజల సంక్షేమమే తన రాజకీయ జీవితానికి ప్రధాన లక్ష్యమని చంద్రబాబు పేర్కొన్నారు.

అక్షర ఆయుధం న్యూస్ :-సహనంతోనే ముందుకు సాగుతున్నా:వైసీపీ పాలనలో తనపై జరిగిన అరెస్ట్, కేసులు, వేధింపులను సీఎం చంద్రబాబు నాయుడు మరోసారి గుర్తుచేశారు. తప్పు లేకుండా మాజీ ముఖ్యమంత్రిని అర్ధరాత్రి అరెస్ట్ చేసి రాజమహేంద్రవరం జైలుకు తరలించారని అన్నారు. తాను జైలులో ఉన్న సమయంలో తెలుగు ప్రజలు దేశవ్యాప్తంగా స్పందించారని, హైదరాబాద్‌లో టెకీలు, దేశ విదేశాల్లోని తెలుగు వారు నిరసనలు తెలిపారని చెప్పారు. తనకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన పవన్ కళ్యాణ్‌ను కూడా అడ్డుకున్నారని చంద్రబాబు ఆరోపించారు. గత పాలకులు పెట్టిన కొన్ని కేసులను కోర్టులు కొట్టివేశాయని, ఈడీ వంటి సంస్థలు కూడా వ్యవహారంలో ఏమీ లేదని తేల్చాయని పేర్కొన్నారు. తాను ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రతీకారం తీర్చుకోవాలంటే ఒక్క నిమిషం చాలని, కానీ ఆ పని చేయలేదని స్పష్టం చేశారు. తనకు సహనం ఎక్కువని, తాను చేసే ప్రతి పనిలో తెలుగు జాతికి న్యాయం జరగాలన్నదే లక్ష్యమని అన్నారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసును ప్రస్తావిస్తూ జగన్ కుటుంబ వ్యవహారాలపై కూడా తీవ్ర ఆరోపణలు చేశారు.



సెప్టెంబర్ 15న బ్రహ్మోత్సవాలకు
సి.యం రాక

అక్షర ఆయుధం న్యూస్ :-తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. సెప్టెంబర్ 14న సాయంత్రం అంకురార్పణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. సెప్టెంబర్ 15న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వామివారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించి, రాత్రి పెద్దశేష వాహన సేవలో పాల్గొంటారు. అదే రోజు భక్తుల కోసం ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నారు. సెప్టెంబర్ 16న రిలయన్స్ విరాళంగా ఇచ్చిన 25 ఎలక్ట్రిక్ బస్సులను సీఎం ప్రారంభించడంతో పాటు 2027 టీటీడీ క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరిస్తారు. బ్రహ్మోత్సవాలకు 25 రాష్ట్రాలతో పాటు సింగపూర్, జర్మనీ నుంచి కళాకారులు పాల్గొననున్నారు. భక్తుల భద్రత కోసం 3,000 మంది పోలీసులు, 2,500 మంది టీటీడీ నిఘా, భద్రతా సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నారు. గరుడసేవకు గతేడాదితో పోలిస్తే 15–20 శాతం అదనంగా భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో అన్నప్రసాద ఏర్పాట్లను కూడా పెంచారు. గతేడాది 6.13 లక్షల మందికి అందించిన అన్నప్రసాదాన్ని ఈసారి 9.30 లక్షల మందికి అందించేందుకు సిద్ధమయ్యారు. దర్శనం, వసతి, రవాణా, వైద్యం, పారిశుద్ధ్యం, విద్యుత్ తదితర అన్ని విభాగాల్లో ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. భక్తుల సౌకర్యం కోసం రోజుకు 10 లక్షల లడ్డూలను అందుబాటులో ఉంచనున్నారు. ప్రమాదవశాత్తు మరణించే టీటీడీ ఉద్యోగుల కుటుంబాలకు బీమాను రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలని నిర్ణయించారు. తిరుమలలో సహజ మరణం సంభవించిన భక్తుల కుటుంబాలకు రూ.2 లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ అందించే పథకాన్నీ అమలు చేయనున్నారు.

ఏఐపై న్యాయపోరాటం
గవర్నర్‌కు ఫిర్యాదు

అక్షర ఆయుధం న్యూస్ :-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను కలిసి రాష్ట్రంలోని శాంతిభద్రతలు, రైతులు, నిరుద్యోగులు, యువత సమస్యలపై ఫిర్యాదు చేసింది. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా తమపై, ముఖ్యంగా మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు దాడి చేశారని ఆరోపించారు. తమ హక్కులను కాలరాస్తూ సభలోకి రాకుండా అడ్డుకున్నారని, హైకోర్టు ఆదేశాలను కూడా ప్రభుత్వం పట్టించుకోలేదని కేటీఆర్ అన్నారు. కేసీఆర్‌పై జరిగిన దాడి, ఆయన ఇంటి వద్ద జరిగిన ఘటనలను కూడా గవర్నర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన ఫొటోలు, వీడియోలు ఏఐతో రూపొందించినవని ఆరోపిస్తూ, ఇప్పటికే ఫిర్యాదు చేశామని చెప్పారు. తప్పుడు చిత్రాలు, తప్పుడు ఫిర్యాదులు ఉపయోగించిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. తాము ప్రస్తావించిన ప్రతి అంశంపై విచారణ జరిపిస్తామని గవర్నర్ హామీ ఇచ్చారని తెలిపారు.



పిల్లలపై సోషల్ మీడియా ఆంక్షలు

అక్షర ఆయుధం న్యూస్:2047 నాటికి వికసిత భారతం సాధించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. దేశాన్ని విమర్శించకుండా విధానాలను విమర్శించాలని సూచించారు. గ్రామీణ సాధికారతతోనే దేశ సమగ్ర అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు పాఠశాలల్లో మోరల్ సైన్స్‌ను తప్పనిసరి చేయాలని అన్నారు. 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాపై ఆంక్షలు అవసరమని అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియాలో ద్వేషం, దూషణ, హింసను ప్రోత్సహించే కంటెంట్‌ను అరికట్టాలని సూచించారు. కుటుంబ వ్యవస్థ, భారతీయ సంస్కృతి, నైతిక విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామీణ యువతకు విద్య, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించడమే స్వర్ణభారత్ ట్రస్ట్ లక్ష్యమని తెలిపారు. పదవీ విరమణ చేసినా ప్రజా సేవకు దూరం కాలేదని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు.

సంగారెడ్డి జిల్లా ఆనందం హెడ్ కాన్స్టేబుల్ గుండెపోటుతో మరణం — తెలంగాణ ప్రభుత్వం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు మల్కాపూర్ గ్రామ ప్రజలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు



సంగారెడ్డి జిల్లా, ఝరాసంగం: సెప్టెంబర్ 9 అక్షర ఆయుధం న్యూస్ రిపోర్టార్ రాజుకుమార్ సంగారెడ్డి జిల్లాకు చెందిన హెడ్ కానిస్టేబుల్ ఆనందం గారు నిన్న గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించడం జరిగింది. విధి నిర్వహణలో ఎంతో అంకితభావంతో పనిచేసిన ఆయన మృతి పోలీస్ శాఖకు తీరని లోటు

ఆయన చేసిన సేవలను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించింది. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గౌరవ వందనం చేసి,తుపాకులతో గాల్లో కాల్పులు జరిపి తుది వీడ్కోలు పలికారు.ఆనందం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేస్తున్నాము అని తెలిపారు. అయన అందరితో స్నేహ భావంతో,ప్రేమ, జాలి, దయ గుణాలు కలిగిన వ్యక్తి అని తెలిపారు.ఆయన పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకునారు. కొండాపూర్ మండల్ పరిధిలోని మల్కాపూర్ గ్రామ ప్రజలు దిగ్భ్రాంతి వ్యక్తం పరిచారు. అయన మృతి పట్ల కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు, పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు అయన కు తుది కనీటి వీడ్కోలు పలికారు.


శ్రీ మొగిలీశ్వర స్వామి దేవస్థానం నందు హుండీ లెక్కింపు

అక్షర ఆయుధం న్యూస్ ప్రతినిధి, పి శ్రీరాములు పూతలపట్టు నియోజకవర్గ ఇన్చార్జ్ సెప్టెంబర్ 9 శ్రీ మొగిలీశ్వర స్వామి దేవస్థానం నందు హుండీ లెక్కింపుద్వారా ఆదాయము రూ567157/- చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం మొగిలి గ్రామంలో వెలసిన శ్రీ స్వయంభు మొగిలీశ్వర స్వామి దేవస్థానం నందు హుండీలు లెక్కింపు కార్యక్రమం ఆలయ వంశపారంపర్య ధర్మకర్త M.B విజయకుమార్ ఆధ్వర్యంలో, చిత్తూరు దేవాదాయశాఖ తనిఖిదారు S. శ్వేత మరియు కార్యనిర్వహణాధికారి ఏ.మునిరాజ పర్యవేక్షణలో 110 రోజులుకు గాను ఆలయ హుండీలు ద్వారా రూ 4,74,049లు అన్నదానం హుండీలు ద్వారా రూ 93,108లు మొత్తం కలిసి రూ 5,67,157 ఆదాయం వచ్చినది హుండీ లెక్కింపు కార్యక్రమమునకు భ్రమరాంబికా సేవాసమితి పుంగనూరు మరియు భక్తులు ప్రసాద్ నాయుడు, సోమశేఖర్ నాయుడు , ఆలయ సిబ్బంది పాల్గొన్నారు



వనపర్తి జిల్లాలోని కొప్పునూరు గ్రామాన్ని జలజీవన్ మిషన్ గా పిలుస్తున్నారు: సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న గారు.








అక్షర ఆయుధం న్యూస్ వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం రిపోర్టర్ మేకల సతీష్ యాదవ్ ఈ రోజు మన గ్రామానికి చాలా గర్వకారణమైన రోజు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలు చేస్తున్న హర్ ఘర్ జల్ కార్యక్రమం ద్వారా మన గ్రామంలోని ప్రతి ఇంటికి పైప్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించే లక్ష్యం విజయవంతంగా పూర్తి అయ్యింది.ఈ పథకం ద్వారా మన గ్రామంలోని ప్రతి ఇంటికి ట్యాప్ కనెక్షన్ కల్పించబడింది. ఇకపై మన గ్రామ ప్రజలకు సురక్షితమైన మరియు నాణ్యమైన తాగునీరు అందుబాటులో ఉంటుంది. ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలు దూర ప్రాంతాలకు వెళ్లి నీరు తేవాల్సిన అవసరం లేకుండా సౌకర్యం కల్పించబడింది.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన ప్రభుత్వ అధికారులు, ఇంజినీర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలందరికీ నా హృదయపూర్వకధన్యవాదాలుతెలుపుతూ.....ఇకపై మనందరి బాధ్యతగా ఈ నీటి వనరును జాగ్రత్తగఉపయోగించడం. నీటిని వృథా చేయకుండా వినియోగించాలని తెలియజేశారు.పైప్ లైన్లు లేదా ట్యాపులుఎక్కడైనాదెబ్బతిన్నట్లయితే వెంటనే గ్రామ పంచాయతీకి తెలియజేయాలి.మన గ్రామ త్రాగునీటి వ్యవస్థను మా సొంత ఆస్తిగా చూసుకుంటామని నీటిని పొదుపుగా ఉపయోగిస్తామని, తాగునీటి పరిసరాలను పరిశ్రమ పరిశుభ్రంగా ఉంచుకుంటామని తాగునీటి వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించుకుంటామని మరియు ముఖ్యంగా ప్రతి ఇంటికి ప్రతిరోజు సురక్షితమైన నీరు అందేలా మేము సహకరిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా నేను గర్వం ప్రకటిస్తున్నాను. మన గ్రామం హర్ ఘర్ జల్ మిషన్ గా ప్రకటించబడింది.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ నాగరాజు గారు. అధికారులు, ఇంజనీర్లు.ఫస్ట్ వార్డ్ మెంబర్ తగరం శ్రీనివాసులు గారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ యువ నాయకుడు తగరం రవివర్మ గారు. గ్రామ సిబ్బంది. ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

అన్యాయాన్ని ఎదిరించినోడు నాకు ఆరాధ్యుడు'- మహానీయుడు కాళోజి



అక్షర ఆయుధం న్యూస్"చర్ల మండల రిపోర్టర్ (సెప్టెంబర్ 9): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రముఖ కవి,తెలంగాణ ముద్దుబిడ్డ కాళోజీ నారాయణరావు,జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంను పురస్కరించుకొని బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రధాన చార్యులు ఎన్.నరేందర్,అధ్యాపక బృందం,అధ్యాపకేతర సిబ్బంది,ఎన్ఎస్ఎస్ పీవో,వాలంటీర్లు,విద్యార్థినీ విద్యార్థులు కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో పాల్గొన్న సభా అధ్యక్షులు కళాశాల ప్రధాన చార్యులు ఎన్.నరేందర్ మాట్లాడుతూ "అన్యాయాన్ని ఎదిరించినోడు నాకు ఆరాధ్యుడు" అని చాటి చెప్పిన మహనీయుడు కాళోజీ నారాయణరావు అని అన్నారు.కాళోజీ ప్రతి విద్యార్థికి ఆదర్శమూర్తి అని కొనియాడారు.తన అక్షరాలను ప్రజా సమస్యలపై ఆయుధాలుగా మలచి, 'నా గొడవ'రచన ద్వారా సమాజంలో చైతన్యాన్ని రగిలించిన ప్రజాకవి కాళోజీ అని పేర్కొన్నారు.ఎన్ఎస్ఎస్ పీవో జి.సుధాకర్ మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు1914 సెప్టెంబర్9న జన్మించారని తెలిపారు.ప్రజాకవి, కాళన్న వంటి బిరుదులతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన కాళోజీ,నిజాం పాలన, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా తన కలంతో పోరాటం సాగించారని గుర్తుచేశారు.తెలంగాణ భాష,యాస, సంస్కృతి,ప్రజల జీవన విధానాన్ని తన రచనల ద్వారా ప్రతిబింబించిన కాళోజీ సాహితీ సేవలు చిరస్మరణీయమని వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధా నచార్యులు, అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది,ఎన్ఎస్ఎస్ పీవో, వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి: నియోజకవర్గ అభివృద్ధి, నీటి విడుదలపై వినతిపత్రం



అక్షర ఆయుధం న్యూస్"~ఆర్మూర్ మండల్ ~తేది:~9*9*2026*తెలంగాణ రాష్ట్ర హైదరాబాద్ మహానగరంలో అసెంబ్లీ ఆవరణలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆర్మూర్ నియోజకవర్గ పరిధిలోని పలు కీలక అభివృద్ధి పనులు, పెండింగ్ సమస్యల పరిష్కారం మరియు సాగునీటి విడుదలపై ముఖ్యమంత్రికి ఒక సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు.వినతిపత్రంలోని ముఖ్యమైన డిమాండ్లు:ఆర్మూర్ మున్సిపల్ అభివృద్ధికి రూ. 100 కోట్లు: ఆర్మూర్ మున్సిపల్ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడానికి, మౌలిక వసతుల కల్పన కోసం రూ. 100 కోట్ల ప్రత్యేక నిధులను కేటాయించాలని కోరారు.నూతన మున్సిపల్ భవనానికి రూ. 7.50 కోట్లు: ఆర్మూర్ పట్టణ మున్సిపాలిటీ నూతన పరిపాలనా భవన నిర్మాణానికి రూ. 7.50 కోట్ల నిధులను మంజూరు చేసి, తక్షణమే అన్ని రకాల అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.గుత్ప ఎత్తిపోతల పథకం నుండి నీటి విడుదల: ప్రస్తుతం నడుస్తున్న ఖరీఫ్ పంటల సాగును దృష్టిలో ఉంచుకుని, గుత్ప ఎత్తిపోతల పథకం (లిఫ్ట్ ఇరిగేషన్) ద్వారా తక్షణమే సాగునీటిని విడుదల చేయాలని కోరారు.పెండింగ్ పనుల పూర్తి: నియోజకవర్గంలో సుదీర్ఘ కాలంగా నిలిచిపోయిన వివిధ అభివృద్ధి పనులను వెంటనే పునఃప్రారంభించి పూర్తి చేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్లారు.సీఎం రేవంత్ రెడ్డి సానుకూల స్పందన:ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి విజ్ఞప్తులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఆర్మూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి, నూతన భవన నిర్మాణానికి అతి త్వరలోనే సాధ్యమైనంత వరకు నిధులు మంజూరు చేసి పనులు వేగవంతం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా, ఖరీఫ్ పంటల కోసం గుత్ప నుండి తక్షణమే సాగునీటిని విడుదల చేయాలని సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఫోన్ ద్వారా ఆదేశించినట్లు ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి మీడియాకు తెలిపారు. నియోజకవర్గ ప్రగతికి సహకరిస్తానని హామీ ఇచ్చిన సీఎం వారికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. *ఇట్లు :~ఆర్మూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి *వార్త సేకరణ:~" అక్షర ఆయుధం న్యూస్" ఆర్మూర్ మండల్ రిపోర్టర్ మర్యా ల వేంకటేశం గుప్తా మొబైల్ నెంబర్ 9885897440

నేడుకాళోజీ జయంతి. తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు

కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి



(అక్షర ఆయుధం న్యూస్)సెప్టెంబర్ 10 రిపోర్టర్ శివలింగం వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లా బుధవారం రోజున తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయం వేములవాడ ప్రజాకవి కాలోజి నారాయణ రావు జయంతి ని పురస్కరించుకుని వారికి ఘన నివాళి అర్పించనైనది అనంతరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ సెప్టెంబర్ 9న తెలంగాణ భాషా దినోత్సవం పురస్కరించుకొని అందరికీ తెలంగాణ భాష దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు నీ భాషలో నీ బతుకు ఉంది నీ యాసలో మీ సంస్కృతి ఉంది అని చాటిన ప్రజాకవి కాళోజీ మాటలు అక్షర సత్యాలని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు దక్షిణ తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ వెన్నెల వెంకటేష్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు వారాల దేవయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మానవాడ లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు

వేములవాడలోని 3, 4, 15, 18, 27 వార్డుల్లో ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ

ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో శరవేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా నిధుల జమ ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పనుల్లో వేగం పెంచాలని పిలుపు



అక్షర ఆయుధం న్యూస్ సెప్టెంబర్ 9 రిపోర్టర్ శివలింగం వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పరిధిలోని 3, 4, 15, 18, 27 వార్డుల్లో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు బుధవారం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపనలు చేశారు. స్థానిక కౌన్సిలర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు లబ్ధిదారులతో కలిసి ఆయా వార్డుల్లో నిర్వహించిన భూమి పూజ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అర్హులైన పేద కుటుంబాలకు మంజూరైన ఇండ్ల స్థలాల పట్ట పూజలు నిర్వహించి, నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని పేద కుటుంబాలకు ఆర్థిక కొరత లేకుండా చూసేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి విడతల వారీగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా నిధులు జమచేస్తూ, వారు ఆత్మగౌరవంతో సొంత ఇంట్లో నివసించేలా పాలకులు సంక్షేమ బాటలో పయనిస్తున్నారని పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక కృషితో పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయని చైర్మన్ కొనియాడారు. పట్టణంలో తొలి విడత కింద మంజూరైన గృహాల్లో అత్యధిక శాతం ఇప్పటికే నిర్మాణాలు పూర్తి చేసుకొని, లబ్ధిదారులు అత్యంత సంతోషంగా గృహప్రవేశాలు కూడా చేసుకోవడం అభినందనీయమన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పనులు అనుకున్న సమయానికి వేగవంతంగా సాగుతున్నాయని చెప్పారు. ఇప్పుడు నూతనంగా 3, 4, 15, 18, 27 వార్డుల్లో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు కూడా ఏమాత్రం ఆలస్యం చేయకుండా, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకుంటూ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఈ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా న్యాయం జరుగుతుందని, ఇంటి నిర్మాణాల్లో లబ్ధిదారులకు ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు నిరంతరం పర్యవేక్షిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక వార్డు కౌన్సిలర్లు గుడిసె సంతోష కరుణాకర్, కొండ రాజశేఖర్, తోట రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంఘ స్వామి యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు, లబ్ధిదారులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

కేసీఆర్ కు ప్రాణహాని కలిగించే కుట్రలపై పోలీసుస్టేషన్లో బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు



అక్షర ఆయుధం ప్రతినిధి శ్రీనివాసరావు బూర్గంపహాడ్ , సెప్టెంబర్ 9:తెలంగాణ జాతిపిత, తొలి తెలంగాణ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్కి ప్రాణహాని కలిగించే కుట్రపై బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం బూరంపహాడ్ పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్కు భౌతికంగా కీడు జరగాలని కోరుకోవడం నేరపూరిత చర్య అన్నారు. పార్టీపరంగా భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ నేరాన్ని ప్రోత్సహించేలా షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కేసీఆర్ చావుకోరుతూ వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరమన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా నేరాన్ని ప్రోత్సహిస్తున్న వారిని క్షమించవద్దని, చట్టపరంగా విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో జవాబు చెప్పలేక బీఆర్ఎస్ నాయకులను అడ్డుకున్నారని, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చావుకోరిన కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకర్ తో పాటు నేరాన్ని ప్రోత్సహించిన రేవంతెడ్డిపై కేసునమోదు చేయాలని బూర్గంపహాడ్ పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, సారపాక పట్టణ అధ్యక్షులు కొనకంచి శ్రీను, మండల నాయకులు మేదర లక్ష్మినారాయణరెడ్డి, దారం కృష్ణారెడ్డి, మేదగం శ్రీనివాసరెడ్డి, కురుకుంట్ల చిన్నపరెడ్డి, చేతుల పెద్దవీరాజు, బానోతు శ్రీను, వార్డుసభ్యులు నాగేశ్వరరావు, కోటయ్య, తుంగ నాగయ్య, మాజీ గ్రామకమిటీలు కాసిమళ్ల సురేష్, బోరెం శ్రీను, గుల్షమ్మద్, కామిరెడ్డి పద్మ, మాజీ ఎంపీటీసీ దాసరి వెంకటరమణ, బండారి లక్ష్మినారాయణ, మదమంచి రాజేశ్వరరావు, సాదిక్పాషా, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, కేవీ.రమణ, యారం వెంకటరెడ్డి, నరేషెడ్డి, పంగి సురేష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేవంత్ ప్రభుత్వంపై మహిళల ఆగ్రహం.. బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

-హామీలు కాదు.. అమలు కావాలి.. నిలిచిపోయిన సంక్షేమ పథకాలను -పునఃప్రారంభించాలి మహిళలు..మారబోయిన రవి యాదవ్



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 9 (అక్షర ఆయుధం న్యూస్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని రాజీవ్ గృహకల్ప (ఆర్‌కే) ప్రాంతానికి చెందిన పలువురు మహిళలు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు అనిత రట్టి, పద్మావతి, ఎం.పద్మ, నాగమణి, శ్రీ విజయ, కృష్ణవేణి ఆధ్వర్యంలో ఈ చేరిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి యాదవ్ కొత్తగా పార్టీలో చేరిన మహిళలకు బీఆర్ఎస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మహిళలతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పలు హామీల అమలులో ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మినహా ఇతర హామీల అమలుపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన పలు సంక్షేమ కార్యక్రమాలపై తమకు నమ్మకం ఉందని, ప్రస్తుతం కొన్ని పథకాలు నిలిచిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.“హామీలు కాదు.. అమలు కావాలి. నిలిచిపోయిన సంక్షేమ పథకాలను పునఃప్రారంభించాలి. మహిళల సమస్యలకు ప్రభుత్వం వెంటనే పరిష్కారం చూపాలి” అని మహిళలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణలో మహిళల సంక్షేమం, ఆర్థిక భద్రత, ఆత్మగౌరవం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టకుండా వాటి అమలుపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. మహిళలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం ప్రజల తరఫున ప్రశ్నిస్తుందని తెలిపారు. రాజీవ్ గృహకల్ప ప్రాంతం నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరడం పార్టీపై ప్రజలలో ఉన్న విశ్వాసానికి నిదర్శనమని రవి యాదవ్ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పోరాటాన్ని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. "మహిళల డిమాండ్లు ఇలా ఉన్నాయి" హామీలు కాదు..అమలు కావాలి, "నిలిచిపోయిన సంక్షేమ పథకాలు పునఃప్రారంభించాలి", "మహిళల సమస్యలకు ప్రభుత్వం వెంటనే పరిష్కారం చూపాలి", "మహిళల కోసం .ప్రజల కోసం..బిఆర్ఎస్ పోరాటం కొనసాగాలి". ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా నాయకులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సైదాపూర్‌లో బెల్ట్‌షాపుల బాగోతం?

యథేచ్ఛగా మద్యం విక్రయాలు.. పట్టించుకోని అధికారులు? గ్రామాల్లో విచ్చలవిడిగా సాగుతున్నాయంటున్న స్థానికులు



అక్షర ఆయుధం న్యూస్: సైదాపూర్: మండలం అలాగే పలు గ్రామాల్లో బెల్ట్‌షాపులు యథేచ్ఛగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులు లేకుండానే మద్యం విక్రయాలు సాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా సాయంత్రం, రాత్రి వేళల్లో మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయని చెబుతున్నారు.బెల్ట్‌షాపుల కారణంగా గ్రామాల్లో మద్యం అందుబాటులోకి రావడంతో యువతపై తీవ్ర ప్రభావం పడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్యం మత్తులో కుటుంబ కలహాలు, గొడవలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు తగిన స్థాయిలో చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.చర్యలు ఎప్పుడో? మండలంలోని బెల్ట్‌షాపులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. అనుమతులు లేకుండా మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. బెల్ట్‌షాపుల నిర్వహణపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడించాలని కోరుతున్నారు.

మేడుకుర్తి పీహెచ్‌సీలో డీపీఎంఓ డాక్టర్ రమేష్ ఆకస్మిక తనిఖీ



అన్నమయ్య జిల్లా కలికిరి మండలం(అక్షర ఆయుధం న్యూస్ రిపోర్టర్ జయకుమార్)మేడుకుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ప్రోగ్రామ్ మానిటరింగ్ ఆఫీసర్ డీపీఎంఓ డాక్టర్ రమేష్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వివిధ విభాగాలను పరిశీలించడంతో పాటు రోగులకు అందుతున్న వైద్య సేవలను నిశితంగా పరిశీలించారుఆసుపత్రిలోని వైద్య రికార్డులు రిజిస్టర్లు మందుల నిల్వలు హాజరు పట్టికలను తనిఖీ చేశారు

అలాగే ఎస్ఏఎస్ఏ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారుఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉండాలని ఆదేశించారుప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు మందులు ప్రజలందరికీ సక్రమంగా అందేలా చూడాలని వైద్యాధికారులకు సూచించారుఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రోగుల పట్ల ఆప్యాయంగా వ్యవహరించాలని తెలిపారుఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ కావ్యగాంధీ డాక్టర్ ప్రసన్నలక్ష్మి హెల్త్ సూపర్వైజర్ సుధాకర్ గిరిజమ్మ స్టాఫ్ నర్స్ విజయనిర్మల ఫార్మసిస్ట్ భారతమ్మ ల్యాబ్ టెక్నీషియన్ సందీప్ ఆరోగ్య సిబ్బంది మరియు పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు

కృష్ణాపురం గ్రామం క్షేత్ర సందర్శన



బొబ్బిలి (అక్షర ఆయుధం ప్రతినిధి సతీష్)జిల్లా వ్యవసాయాధికారి మండేలా రామారావు ఈరోజు బొబ్బిలి మండలం లో ఉన్న పంటల పరిస్థితి పరిశీలన నిమిత్తం కృష్ణాపురం గ్రామం క్షేత్ర సందర్శన చేయడం జరిగినది.ఇందులో భాగంగా ప్రస్తుత వాతావరణ పరిస్థితి లో వర్షాభావ పరిస్థితుల్లో దెబ్బతిన్న పంటలు పరిశీలించడం జరిగినది. మెట్ట భూముల్లో వేసిన ఎద వరి పంట పొలాలని రైతులతో పరిశీలించడం జరిగినది.పంటల బీమా చేసుకున్న రైతులు విధిగా పంట నమోదు చేసుకోవాలి అని.అలాగే రాబోయే కాలంలో పడే వర్షాలకు ప్రత్యామ్నాయ పంటలు మీద దృష్టి సారించాలని వాటికి అవసరం అయ్యిన విత్తనాలు రాయితీ పై అందిస్తాం అని అలాగే ప్రస్తుత పరిస్థితులని ప్రభుత్వానికి నివేదిస్తాం అని రైతులకి భరోసా ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు మధుసూదన్ గారు,మండల వ్యవసాయాధికారి బొబ్బిలి ,గ్రామ వ్యవసాయ సహాయకులు స్వర్ణలత మరియు రైతులు పాల్గొనడం జరిగినది.

టీఎంజేఎఫ్ మహాసభలకు ఎస్సై, సర్పంచ్ సంఘీభావం



ఉప్పునుంతల న్యూస్ సెప్టెంబర్ 9 అక్షర ఆయుధం రిపోర్టర్ కాలురి మల్లేష్ ఉప్పునుంతల మండల కేంద్రంలోని తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం (టీఎంజేఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించనున్న 3వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన కరపత్రాలను ఉప్పునుంతల ఎస్సై పుట్ట మహేష్, ఉప్పునుంతల గ్రామ సర్పంచ్ చింతగల శ్రీనివాసులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టీఎంజేఎఫ్ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, భద్రతతో పాటు సామాజిక సమస్యలపై మహాసభల్లో చర్చించనున్నట్లు తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి టీఎంజేఎఫ్ నిరంతరం కృషి చేస్తోందన్నారు,సెప్టెంబర్ 12న హైదరాబాద్‌లోని కోఠి బీసీస్టడీ భవన్‌లో నిర్వహించనున్న టీఎంజేఎఫ్ 3వ రాష్ట్ర మహాసభలకు అచ్చంపేట ప్రాంతం నుంచి జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో టీఎంజేఎఫ్ నాయకులు, టీ న్యూస్ చందు, జనం సాక్షి విజయ్‌కుమార్, ప్రజాదర్బార్ జైపాల్, సత్యవార్త మెట్రో జంగయ్య, రేనయ్య, నీలగిరి ఎక్స్‌ప్రెస్ రామకృష్ణ, వి9 సుందర్, ప్రజాదర్బార్ రాము, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

AR STUDIOS
AKHILESH REDDY STUDIOS
CREATIVE MEDIA & DIGITAL SOLUTIONS

డీకేటి భూములు మార్పుల పై విచారణ

అమరేశ్వరి చేసిన అవకతవకలపై విచారణ



పెనగలూరు(ఆగస్టు 09),అక్షర ఆయుధం న్యూస్:పెనగలూరు మండలంలో గతం లో ఇంచార్జీ తహసీల్దార్ గ పని చేసిన దుద్దెల అమరేశ్వరి మార్చిన డీకేటి భూముల మార్పులపై ఈది. శివ కుమార్ తిరుపతి జిల్లా కలెక్టర్ కు చేసిన ఫిర్యాదు పై జీఎన్ ఎస్ ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భరత్ నాయక్ విచారణ చేసారు. బుధవారం పెనగలూరు తహసీల్దార్ కార్యాలయంలో జీఎన్ ఎస్ ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పలు రికార్డులు పరిశీలించారు. రికార్డులు గోల్ మాల్, డీకేటి భూములు మార్పులపై అర్జీ దారుడి నుంచి స్టేట్మెట్ తీసుకున్నారు. అసైండ్ భూములు బాధలాయింపు నిషేధ చట్టం -1977 ఉల్లంఘించి డీకేటి భూములు వారసులకు కాకుండా కొనుగోలు చేసిన వారికి మార్పులు చేసినట్లు అర్జీ దారుడు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కి చెప్పారు. చట్టాన్ని ఉల్లంఘించి డీకేటి భూముల క్రయ విక్రయాలను అప్పటి ఇంచార్జీ తహసీల్దార్ దుద్దెల అమరేశ్వరి ప్రోత్సహించి పెద్ద ఎత్తున ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు అర్జీదారుడు ఆరోపించారు. పూర్తి నివేదిక జిల్లా కలెక్టర్ కు అందచేస్తామని జీఎన్ ఎస్ ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తెలిపారు

ఇష్టపూర్వకంగా ఒక్కటైన ఆదర్శ వికలాంగ దంపతులు



అక్షర ఆయుధం న్యూస్ సైదాపూర్: మందలంలోని అమ్మనగర్తి గ్రామానికి చెందిన వికలాంగ యువతీ యువకుడు ఇష్టపూర్వకంగా వివాహ బంధంతో ఒక్కటయ్యారు. గ్రామానికి చెందిన ఎల్లపెల్లి పౌలు, కషాపాక సంధ్య పరస్పర అంగీకారంతో వివాహం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సూతన దంపతులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. దివ్యాంగత తమ జీవితానికి అడ్డంకి కాదని నిరూపిస్తూ, పరస్పర సహకారంతో ఆదర్శంగా జీవించాలని ఆకాంక్షించారు.వివాహ వేడుకలో కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు, నాయకులు పాల్గొని సూతన దంపతులను ఆశీర్వదించారు.

జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి తహసీల్దార్ కు వినతి



ఆలూరు అక్షర ఆయుధం రిపోర్టర్ బెస్త గోవిందరాజులు జర్నలిస్టులపై అక్రమంగా నమోదు చేసిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఏపీయూడబ్ల్యూజే ఆలూరు తాలూకా కమిటీ నాయకులు తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు నంద్యాల లకు చెందిన ఐ న్యూస్ రిపోర్టర్ లు సురేష్ నాగ చంద్రాలపై కేసు నమోదు చేయడం స్టాఫ్ రిపోర్టర్ బసవరాజు ను బెదిరించడం జర్నలిజం పై దాడిగా వారు పేర్కొన్నారు వార్తలపై అభ్యంతరాలు ఉంటే చట్టపరమైన మార్గాలను ఆశ్రయించాలి తప్ప పోలీసును ఉపయోగించి జర్నలిస్టులను వేధించడం సరికాదన్నారు ముఖ్యమంత్రి డిజిపి వెంటనే జోక్యం చేసుకొని అరెస్ట్ అయిన జర్నలిస్టులను విడుదల చేసి కేసులను ఎత్తివేయాలని ఏపీయూడబ్ల్యూజే నాయకుడు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు



అనంతగిరి మండల సి పి ఎమ్ జెడ్ పి టి సి పర్యటన – కొండిభ పంచాయితీ.

సిసాముండ గ్రామంలో పర్యటించిన అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు.





అక్షర ఆయుధం న్యూస్ 9 సెప్టెంబర్ 2026 : (రిపోర్టర్ జి రాంబాబు) అల్లూరి జిల్లా. వార్త విశ్లేషణ : అరకు నియోజకవర్గం అల్లూరి జిల్లా. సీసాముండా గ్రామ పర్యటన సందర్భంగా! జడ్పిటిసి దీసరి.గంగరాజు మాట్లాడుతూ గ్రామం లో గుర్తించిన ప్రధాన సమస్యలు.... మండల పరిషత్ పాఠశాల భవనం అసంపూర్తి... భద్యులపై చర్యకు డిమాండ్...

1)సిసాముండ గ్రామంలో నాడు నేడు రెండవవిడత గ్రాంట్స్ నుండి ... మొదలుపెట్టిన పాఠశాల భవనం అసంపూర్తిగా ఉండడంతో విద్యార్థిని విద్యార్థులకు అసౌకర్యం ఉండడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలో 30 మంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.తక్షణమే భవనం పూర్తిచేయలని 36 లక్షలు నిధులు మంజూరైన పాఠశాల భవనం అసంపూర్తిగా ఉండడం విద్యార్థుల తల్లిదండ్రులు,

గ్రామ పర్యటన చేసిన జడ్పీటీసీ అసహనం వ్యక్తం చేశారు. 36 లక్షల డబ్బులు ఖర్చు పెట్టి కూడా భవనం పూర్తి చేయకపోవడం దురదృష్టకరం. నాడు నేడు నిధులపై దర్యాప్త జరిపి పాఠశాల భవనం తక్షణమే పూర్తి చేయాలని ఈ విషయంపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది. మంచినీటి సమస్య 2). గ్రామంలో 40 కుటుంబాలు 250 మంది జనాభా కలిగి ఉన్నారు. గ్రామంలో తాగడానికి మంచినీరు లేక మహిళలు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రావిటీ నుండి వచ్చిన నీరు అందకపోవడం అలాగే గ్రామంలో చుట్టుపక్కల వేసిన బోర్లు పనిచేయకపోవడం సిసాముండ గ్రామానికి తీరనిమంచినీటి సమస్యగా మారింది.ఈ విషయంపై ఆర్. డబ్ల్యూఎస్ డి ఈ రుక్మంధనరావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని కోరడం జరిగింది. తక్షణమే మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని లేనియెడల ఆర్.డబ్ల్యూఎస్ ఆఫీసులో బైటయించి ఆందోళన చేస్తామని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి టోకురు తాజా మాజీ సర్పంచ్ కిల్లో.మోస్య సిసాముండ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కొర్ర అప్పన్న అప్పలస్వామి,లక్ష్మన్ రామస్వామి గ్రామ ప్రజానీకం పాల్గొన్నారు.

కేసీఆర్‌పై హత్యకు ప్రేరేపించే వ్యాఖ్యలా?

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకరయ్యపై -ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి.. బొబ్బ నవతారెడ్డి





శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 9 (అక్షర ఆయుధం న్యూస్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై బహిరంగంగా మరణాన్ని కోరుతూ, ఆయనకు హాని కలిగించేలా ప్రేరేపించే విధంగా చేసిన వ్యాఖ్యలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని మాజీ కార్పొరేటర్, న్యాయవాది బొబ్బ నవతారెడ్డి అన్నారు. ఈ వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ చందానగర్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి చందానగర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నవతారెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేయడం వేరు.. వారి ప్రాణాలకు హాని కలిగించేలా వ్యాఖ్యలు చేయడం వేరని అన్నారు. ప్రజలలో పలుకుబడి ఉన్న రాజకీయ నాయకుడిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ద్వారా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యల వెనుక ఉద్దేశం ఏమిటి? వాటి ద్వారా ఎవరిని ప్రేరేపించాలను కున్నారు? ఈ వ్యాఖ్యలకు మరెవరైనా సంబంధం ఉందా? అనే అంశాలపై పోలీసులు సమగ్ర దర్యాప్త చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో షాద్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కె.శంకరయ్య, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అలాగే పేర్లు వెల్లడించని ఇతర కుట్రదారులపై భారతీయ న్యాయ సంహిత-2023లోని సెక్షన్లు 196, 351(3), 352, 353, 61 కింద కేసు నమోదు చేసి దర్యాప్త చేపట్టాలని ఫిర్యాదులో కోరినట్లు నవతారెడ్డి తెలిపారు. "రాజకీయ విభేదాలు ఉండొచ్చు.. కానీ రాజకీయ ప్రత్యర్థుల ప్రాణాలకు ముప్పు కలిగించే వ్యాఖ్యలకు ప్రజాస్వామ్యంలో చోటు ఉండకూడదు. చట్టం అందరికీ సమానమే. వ్యాఖ్యలు చేసిన వారు ఎంతటి స్థాయిలో ఉన్నా, చట్ట ప్రకారం విచారణ జరిపి నిజానిజాలను నిగ్గుతేల్చాలి" అని నవతారెడ్డి డిమాండ్ చేశారు. ఈ ఫిర్యాదుపై పోలీసులు చట్టపరంగా స్పందించి, ఆరోపణలపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు.

భద్రాచలం నుండి విడదీసి ఆంధ్ర ప్రదేశ్ లో కలిపిన 5 పంచాయతీలు భద్రాచలంలో కలపాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కు వినతి



ఈరోజు సెప్టెంబర్ 9 2026 భద్రాచలం మండలం భద్రాచలం టౌన్ అక్షర ఆయుధం రిపోర్టర్ రాయల శ్రీను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు వినతి పత్రం సమర్పించిన భద్రాచలం కాంగ్రెస్ నాయకులుభద్రాచలం మండలంలో గతంలో ఉన్న అయిదు గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలం మండలంలో విలీనం చేయాలని కోరుతూ రాష్ట్ర పెఐక కార్పొరేషన్ వైస్ చైర్మన్ బుదగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో భద్రాచలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు.ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన భద్రాచలం మండలంలోని ఏటపాక, పురుషోత్తపట్నం, కన్నాయిగూడెం, గుండాల, పిచుకలపాడు అయిదు గ్రామపంచాయతీలను తిరిగి భద్రాచలం మండలం, తెలంగాణ రాష్ట్రంలో కలిపేలా తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు.ఇందులో భాగంగా, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అయిదు గ్రామపంచాయతీల సర్పంచ్‌లతో ఏకగ్రీవ తీర్మానం చేయించి, ఆ తీర్మానంతో గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ కలిసి వినతి పత్రం సమర్పించేందుకు సమయం కేటాయించాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ ని కోరారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, పరిపాలనా ఇబ్బందులను మంత్రివర్యులకు వివరించారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అయిదు గ్రామపంచాయతీలను తిరిగి భద్రాచలం మండలంలో విలీనం చేసే విషయంలో కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ, ఈ విషయంపై తప్పకుండా సానుకూల నిర్ణయం తీసుకునేందుకు కృషి చేస్తామని, భద్రాచలం అభివృద్ధికి తన పంతు సహకారం అందిస్తామని తెలిపారుఈ కార్యక్రమంలో రాష్ట్ర పెఐక కార్పొరేషన్ వైస్ చైర్మన్ బుదగం శ్రీనివాస్ తో పాటు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతిరేల రవికుమార్, రత్నం రమాకాంత్, వెంకట్ రెడ్డి, తిరుపతి రావు, చిట్టిబాబు, నర్రా రాము, కారం దుర్గరావు, గాడి విజయ్, గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

లయన్స్‌క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో కర్నాల్ పల్లిలో 6వ మెగా హెల్త్ క్యాంప్



చేగుంట, సెప్టెంబర్ 9: అక్షర ఆయుధం రిపోర్టర్ ఎర్రం రవీందర్ లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో 200వ ప్రోగ్రాం లో భాగంగా 6వ మెగా ఉచిత హెల్త్ క్యాంప్ ను కర్నాల్ పల్లి గ్రామంలో నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం మల్లారెడ్డి హాస్పిటల్, సూరారం సౌజన్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మల్లారెడ్డి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అనిరుద్, డాక్టర్ పూజిత, మార్కెటింగ్ మేనేజర్ హరి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాజనకు రామచంద్రం, డిస్ట్రిక్ట్ హెల్త్ క్యాంప్స్ చైర్మన్ స్వర్గం సిద్ధిరాములు పర్యవేక్షణలో క్యాంప్ జరిగింది.ఈ క్యాంప్ లో సుమారు 185 మంది గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య పరిరక్షణ, ముందస్తు పరీక్షల ఆవశ్యకతపై వైద్యులు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాజనకు రామచంద్రం, సెక్రెటరీ బుర్రా నాగరాజు, హెల్త్ క్యాంప్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ స్వర్గం సిద్ధిరాములు, ఫస్ట్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, సభ్యులు అంబటి సురేష్, సర్పంచ్ దుర్గ రాములు గౌడ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు రాజనకు రామచంద్రం మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుందన్నారు.

రైల్వే కోడూరులో వృద్ధురాలి హత్య కేసు ఛేదన: డి.ఎస్.పి శ్రీనివాసులు, సీఐ లు, ఎస్సైలు

★24 గంటల్లో ఇద్దరు నిందితుల అరెస్ట్ ★రెండు బంగారు గొలుసులు, నగదు, సెల్‌ఫోన్, నేరానికి వాడిన వస్తువులు స్వాధీనం



అక్షర ఆయుధం న్యూస్ తిరుపతి జిల్లా,రైల్వే కోడూరు,సెప్టెంబర్9,(కే. శ్రీధర్): తిరుపతి జిల్లా,రైల్వే కోడూరు పట్టణంలోని వినాయకనగర్‌లో నివాసముంటున్న రాజాపాలెం మంగమ్మ (70) అనే వృద్ధురాలి దారుణ హత్య కేసును పోలీసులు కేవలం 24 గంటల్లోనే ఛేదించారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి బంగారు ఆభరణాలు, నగదు, సెల్‌ఫోన్ మరియు నేరానికి ఉపయోగించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.ఈ నెల 07.09.2026 రాత్రి సుమారు 08.00 గంటల సమయంలో ఒంటరిగా ఉన్న మంగమ్మపై దాడి చేసి దారుణంగా హత్య చేశారు. ఈ ఘటనపై 08.09.2026న కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ వేగవంతం చేశారు.తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు IPS , ఆదేశాల మేరకు, రాజంపేట డీఎస్పీ వై. శ్రీనివాసరావు, కోడూరు టౌన్ సీఐ చంద్రశేఖర్, కోడూరు రూరల్ సీఐ శ్రీనివాసులు, ఎస్సై లక్ష్మీప్రసాద్ రెడ్డి, ఎస్ఐవినోద్ కుమార్ మరియు సిబ్బందితో కలిసి మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ మరియు సాంకేతిక ఆధారాల సహాయంతో దర్యాప్తు నిర్వహించారు.నమ్మదగిన సమాచారం మేరకు నిందితులు జైనా బి మరియు ఆమె కుమారుడు ఇసాక్ బుడుగుంటపల్లికి వెళ్లే మార్గంలోని వైన్ షాప్ దగ్గర ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులు మంగమ్మ వద్ద ఉన్న బంగారు ఆభరణాలను దొంగిలించే ఉద్దేశంతోనే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు విచారణలో ఒప్పుకున్నారు. హత్య అనంతరం ఇంట్లో ఉన్న రక్తపు మరకలను శుభ్రం చేసి, మృతదేహాన్ని బయటకు తీసుకువచ్చి సందులో పడేసి కేసును పక్కదోవ పట్టించేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న వస్తువులు బంగారు గొలుసు బరువు 32.350 గ్రాములు ఒక జత బంగారు చెవికమ్మలు బరువు 3 గ్రాములు
ఒక బంగారు ఉంగరం బరువు 2.450 గ్రాములు నగదు₹2,500/- ఇసాక్ వద్ద నుంచి ఒక సెల్‌ఫోన్, చెవికమ్మలను పాన్ బ్రోకర్ వద్ద కుదువ పెట్టిన రశీదు, నేరానికి ఉపయోగించిన గుండ్రాయి మరియు ఇనుప సుత్తి.ఈ కేసులో నిందితుడైన ఇసాక్‌పై గతంలో రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 3 దొంగతనం కేసులు, రాజంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 2 కేసులు మరియు పుల్లంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 1 దొంగతనం కేసు నమోదై ఉన్నాయని పోలీసులు తెలిపారు.కేసును వేగంగా ఛేదించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని తిరుపతి జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఒంటరిగా నివసించే వృద్ధులు, ముఖ్యంగా మహిళల భద్రతపై కుటుంబ సభ్యులు, స్థానికులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తిరుపతి జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా 112 కు సమాచారం అందించాలని కోరారు.

నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించా

బ్లాక్ మార్కెట్, దళారి దోపిడిని అరికట్టి ధరల భారాన్ని తగ్గించాలి సిపిఐ డిమాండ్



ఆలూరు అక్షర ఆయుధం రిపోర్టర్ బెస్త గోవిందరాజులు RDO కార్యాలయము ఎదుట ధర్నా సంబంధిత అధికారికి వినతి పత్రంఆకాశాన్నంటుతున్న నిత్యవసర వస్తువుల ధరతో పేదలు కార్మికులు రైతులు ఉద్యోగులు చిరు వ్యాపారస్తులు మధ్యతరగతి కుటుంబాల బతుకులు భారంగా మారాయని ఒకవైపు ప్రజల ఆదాయాలు ఆశించిన స్థాయిలో పెరగకపోగా మరోవైపు రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు కుటుంబ బడ్జెట్లను చింద్రం చేస్తున్నాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్ సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావి రాజు ఆవేదన వ్యక్తం చేశారుఈరోజు సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మండల కార్యదర్శి కల్లుబావి రాజు అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు ఓబి నాగరాజు ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వైటి భీమేష్ బి ఎంకన్న సిపిఐ మండల సహాయ కార్యదర్శి శివరాములు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కొత్తూరు గంగన్న మాజీ సర్పంచ్ హనుమంతు బైచిగేరిరవి దొడ్డనగేరిశంకరయ్య చిన్న పెండేకల్ హనుమంతు పెసల బండ నరసప్ప ఎఐటియుసి షేక్షావలితదితరులు పాల్గొనడం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామనిచెబుతున్నప్పటికీ మార్కెట్ ధరల మాత్రం ఎందుకు అదుపులోకి రావడం లేదని ప్రశ్నించారుప్రభుత్వాలు ధరలను పర్యవేక్షిస్తున్నామని చెబుతున్న ప్రజల కొనుగోలు శక్తి కుటుంబాలపై పడుతున్న భారాన్ని పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు పెట్రోల్ డీజిల్ పై పన్నుల భారాన్ని తగ్గించి రవాణా ఖర్చులను తగ్గించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు మరియు ప్రజలపై అనేకఇంధన ధరలు రవాణా ఖర్చులు పెరగడం వల్ల నిత్యవసర వస్తువుల ధరలపై అదనపు భారం పడుతుందన్నారు

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 50 ఏళ్లు నిండిన బీసీ, ఎస్సీ, మైనారిటీలకు పెన్షన్ ఇవ్వాలి.

పెన్షన్ దరఖాస్తు గడువు సెప్టెంబర్ నెలాఖరు వరకు పొడిగించాలి. పెన్షన్ దరఖాస్తు నిబంధనలు సరళీకరించాలి. అర్హులైన ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించాలి: సీపీఎం మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్.



అక్షర ఆయుధం సెప్టెంబర్ :9 రిపోర్టర్(బుయ్యన శ్రీను) కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 50 ఏళ్లు నిండిన బీసీ, ఎస్సీ, మైనారిటీలకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక పెన్షన్ల నమోదు గడువును సెప్టెంబర్ నెలాఖరు వరకు పొడిగించాలని కోరారు. స్థానిక సుందరయ్య భవనం ప్రజాసంఘాల కార్యాలయంలో మంగళవారం నాడు సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశం షేక్ వలిపాషా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల మూడు నెలల అనంతరం తొలిసారిగా సామాజిక పెన్షన్లను విడుదల చేయడంతో పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న పేదలకు కొంత ఊరట కలిగిందన్నారు. అయితే దరఖాస్తు ప్రక్రియలో విధించిన నిబంధనలు, వివిధ ధ్రువపత్రాల కారణంగా లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా డప్పు కళాకారులు, చర్మకారులకు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ సర్టిఫికెట్ తప్పనిసరి చేయడం వల్ల అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో మాదిరిగానే వారికి సెల్ఫ్ డిక్లరేషన్ ఆధారంగా పెన్షన్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. సెప్టెంబర్ 7న ప్రారంభమైన పెన్షన్ నమోదు ప్రక్రియను సెప్టెంబర్ 16తో ముగించడం సరికాదన్నారు. వరుస సెలవుల కారణంగా లబ్ధిదారులకు తగినంత సమయం ఉండదని, ఇంటి పన్ను రసీదు సహా వివిధ ధ్రువపత్రాలను సమర్పించాల్సి రావడంతో మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అవసరమైన నిబంధనలు మాత్రమే ఉంచి దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేయాలని కోరారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు పెన్షన్ నమోదు ప్రక్రియను కొనసాగించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించాలని యర్నం సాయికిరణ్ డిమాండ్ చేశారు. అలాగే 50 ఏళ్లు నిండిన బీసీ, ఎస్సీ, మైనారిటీలకు పెన్షన్ ఇస్తామన్న కూటమి ప్రభుత్వం హామీని అమలు చేయాలని కోరారు. లేనిపక్షంలో లబ్ధిదారులతో కలిసి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పులదాసు రమేష్,పోచవరపు వెంకటేశ్వర్లు, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ భారీ ఆత్మీయ సమావేశం

చలో మంచిర్యాల పోస్టర్ల ఆవిష్కరణ



అక్షర ఆయుధం మందమర్రి టౌన్ సెప్టెంబర్ 09,జనసేన పార్టీ భారీ ఆత్మీయ సమావేశంలో భాగంగా చలో మంచిర్యాల పోస్టర్లను బుధవారం జనసేన సీనియర్ నాయకులు ఆవుల సాగర్ చేతుల మీదుగా విలేకరుల సమావేశంలో ఆవిష్కరించారు.దీనికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి,ఆదిలాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్ మంతెన సంపత్ కుమార్, చెన్నూర్ నియోజకవర్గ నాయకులు జీవన్ వడ్లకొండ,రాష్ట్ర అధికార ప్రతినిధి మూలా హరీష్ గౌడ్ హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో పెద్దపల్లి ,ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల ఆత్మీయ సమావేశం మంచిర్యాలలోని పద్మనాయక ఫంక్షన్ హాల్లో భారీగా నిర్వహించనున్నామని తెలిపారు.ఈ ఆత్మీయ సమావేశానికి జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ నియోజకవర్గ నాయకులు పిట్టలా సుధాకర్,రసమల్ల రాజేష్,వాసాల అజయ్,చరణ్ ,పవన్ తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్



అక్షర ఆయుధం న్యూస్ కంగ్టి :09-09-2026 రిపోర్టర్ హెచ్ రాజు.నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలంలోని చాప్టా-కె గ్రామానికి చెందిన జాన్వాడే ప్రకాష్ సంగారెడ్డిలో నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కే శ్రీనివాస్ మాట్లాడుతూ, సొంత ఇంటి కల సాకారం కావడం ప్రతి కుటుంబానికి ఎంతో ఆనందదాయకమైన విషయమని అన్నారు. నూతన గృహంలో కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యాలతో జీవిస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివాజీ పటేల్, మాజీ సర్పంచ్ గంగయ్యస్వామి, ఉపసర్పంచ్ బసవరాజ్, రమేష్, ఆకాష్, విజయ్ , దత్తు,సోషల్ మీడియా కోఆర్డినేటర్ నందు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం..

గురువుల సేవలు చిరస్మరణీయం... శంకర్ పల్లి మాజీ సర్పంచ్ శ్రీధర్...



అక్షర ఆయుధం, చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 09 : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శంకర్ పల్లి పరిధిలోని గణేష్‌నగర్ ప్రాథమిక పాఠశాలను శంకర్ పల్లి మాజీ సర్పంచ్, వ్యవసాయ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు శ్రీధర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని శ్రీధర్ పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో గురువులు అందిస్తున్న సేవలు ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అన్నారు. గురువులను గౌరవించడం మన సంప్రదాయమే కాకుండా ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాము, రాకేష్, కన్న, పాషా, తరుణ్, వంశీ, సన్నీ, మణి, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి దోపిడీని అడ్డుకుంటాం



సెప్టెంబర్ 9 అచ్చంపేట న్యూస్ అక్షర ఆయుధం రిపోర్టర్ కాలూరి మల్లేష్ డిండి ప్రాజెక్టు పేరుతో తరలించే నీటిని వెంటనే నిలిపివేయాలి. అచ్చంపేట పట్టణంలో బుధవారం రోజు ఆర్టీసీ బస్టాండ్లో వద్ద అమరవీరుల స్తూపం దగ్గర ప్రజా కవి కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించి ఉమ్మడి పాలమూరు పెండింగ్ ప్రాజెక్టుల జల సాధన జేఏసీ పిలుపు మేరకు,సాగునీరు దోపిడిని అరికట్టే వరకు పోరాడతామ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్,వెల్టూరు గొందిమల్ల బ్యారేజీని నిర్మించాలి, అమ్రాబాద్ లెఫ్ట్, జూరాల-గట్టుఎత్తిపోతల ప్రాజెక్టును చేపట్టాలి, కల్వకుర్తి, నెట్టెంప్రాజెక్టు, భీమా, కోయల్ సాగర్ ప్రాజెక్టును పూర్తిస్థాయిల అందుబాటులో తేవాలని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని రైతులకు దకాల్సిన సాగునీరు డిండి ప్రాజెక్ట్ పేరిట తరలించే చర్యను వెంటనే నిలిపివేయాలి. లేనిపక్షంలో పెద్ద ఎత్తున తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక నారాయణ, రాజ్యాంగ పరిరక్షణ సమితి విజయ్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు పాతుకుల శ్రీశైలం, జక్క బాలకృష్ణయ్య, దండోరా నేత సాంబయ్య, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాశన్న యాదవ్, టీజేఏసీ శ్రీనివాస్, పౌర హక్కుల సంఘం నేత బాలయ్య, రామ్ రహీం యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ, ఓయూజెఏసి మహేష్, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



అక్షరఆయుధంన్యూస్) మహాదేవపూర్ ప్రతినిధి: గోరంట్లరాజు:- జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో తెలుగు భాష ఉపాధ్యాయునిలు జనగామ రజిత, తిరునగిరి ప్రసూన ల ఆధ్వర్యంలో కాళోజీ జయంతి వేడుకలు తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా కవి పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకంగా తెలంగాణ ప్రజల చైతన్యం కొరకు విశేష కృషి చేశారన్నారు. కాళోజి సమాజంలో జరిగే ప్రతి అన్యాయాన్ని ప్రశ్నించాలని అనేవారని తెలిపారు. వర భాష వ్యామోహం తగ్గించుకోవాలని తెలుగు భాషను వ్యవహారిక భాషల్లోనే మాట్లాడాలని కాళోజి అనేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కాలోజి కవితలు, పద్యాలు చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, పి సుధారాణి, వి. వీరేశం, పి. సమ్మయ్య, దీపిక, అనూష, తదితరులు పాల్గొన్నారు.

చోడవరం పట్టణం లో స్వచ్ఛ రథం

నిర్వహించిన పంచాయితీ E.O



అనకాపల్లి జిల్లా ఇంఛార్జ్ సెప్టెంబర్ 10,అక్షర ఆయుధం: చోడవరం పట్టణంలో ఉన్న ఫిషర్ మెన్ కాలనీలో స్వచ్ఛ పదం అనే కార్యక్రమం చోడవరం పంచాయతీ కార్యదర్శి గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా రహదారికి ఇరువైపులు ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి అక్కడున్న కాలువలో చెత్తను తొలగించి ఆ చెత్తను ట్రాక్టర్ ద్వారా దూరంగా తరలించారు.. ఈ కార్యక్రమంలో భాగంగా చోడవరం పంచాయతీ ఈవో గంగాధర్ అక్కడున్న ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త అనే కార్యక్రమం పై అవగాహన కల్పించి. స్థానిక ప్రజానీకం రోడ్లపై కానీ కాలువలో కానీ చెత్త వేయరాదని. అలా చేయడం ద్వారా మన ప్రాంతాన్ని మనమే నాశనం చేసుకుని పలు రోగాలు రావడానికి ఆస్కారాన్ని కల్పిస్తున్నామని ప్రజలంతా ఈ విషయంలో చైతన్యవంతం అవ్వాలని పిలుపునిచ్చారు.

ACB కి చిక్కిన అవినీతి చేప

గతంలో కేసులు ఉన్నాబరితెగింపు ముచ్చటగా మూడోసారి:



అనకాపల్లి జిల్లా ఇంఛార్జ్ సెప్టెంబర్ 10, అక్షర ఆయుధం: కె.కోటపాడు విఆర్ఓ గా పనిచేస్తున్న జి సూర్య నారాయణ భూమి మ్యుటేషన్ కోసం ఓ రైతు వద్దనుంచి 20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు.గతంలో ఇదే తరహా లో పట్టుబడ్డాడు.2022 నాతవరం మండలంలో విఆర్ఓ గా పనిచేస్తున్న సమయంలో ఇదే తరహాలో 20 వేలు లంచం డీమాండ్ చేసి చిక్కాడని ఎసిబి డివిస్పీ రమణమూర్తి తెలిపారు. ఆ కేసులో చార్జిషీటు దాఖలైనట్టు వెల్లడించారు.తాజాగా మరోసారి లంచం తీసుకుంటుండగా పట్టుబడటం చర్చనీయాంశం అయింది.

చిన్నంబావి మండల పరిధిలోషార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం కట్టుబట్టలతో మిగిలిన కుటుంబం.. రూ.10 లక్షల ఆస్తినష్టం



అక్షర ఆయుధం వనపర్తి చిన్నంబావి మండలం రిపోర్టర్ మేకల సతీష్ యాదవ్ రూ.50 వేల నగదు, రెండు తులాల బంగారం బూడిదచిన్నంబావి, సెప్టెంబరు 9 చిన్నంబావి మండలం గూడెం గ్రామంలోని బుధవారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో చోటుచేసుకుంది.క్షణాల్లో మంటల వ్యాప్తిగూడెం గ్రామానికి చెందిన రొడ్డ బిచ్చన్న ఇంట్లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు ఇంటి మొత్తానికి వ్యాపించడంతో దట్టమైన పొగ అలుముకుంది. పరిస్థితిని గమనించిన కుటుంబ సభ్యులు అప్రమత్తమై బయటకు పరుగులు తీయడంతో ప్రాణాపాయం తప్పింది. అయితే ఇంట్లోని వస్తువులు మాత్రం మంటల్లో పూర్తిగా కాలిపోయాయి.నగదు, బంగారం సైతం బూడిదఅగ్నిప్రమాదంలో ఫ్రిజ్, కూలర్, టీవీ, వాషింగ్ మిషన్, డ్రెస్సింగ్ టేబుల్, బీరువా తదితర వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. దుస్తులు, బియ్యం, తినుబండారాలు, పుస్తకాలు, సర్టిఫికెట్లు, ఇతర కీలక పత్రాలు మంటల్లో కాలిపోయాయి. బీరువాలో భద్రపరిచిన రూ.50 వేల నగదు, రెండు తులాల బంగారం సైతం బూడిడైనట్లు బాధిత కుటుంబం తెలిపింది.పొగతో బిచ్చన్నకు గాయాలుమంటలు చెలరేగిన సమయంలో ఇంట్లో ఉన్న బిచ్చన్న దట్టమైన పొగతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గాయపడిన ఆయనను వెంటనే 108 అంబులెన్స్‌లో వీపనగండ్ల ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం వనపర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కట్టుబట్టలతో రోడ్డునఇల్లు, ఇంట్లోని సామగ్రి మొత్తం కాలిపోవడంతో బాధిత కుటుంబం కట్టుబట్టలతో మిగిలింది. ఎన్నో ఏళ్లుగా కూడబెట్టుకున్న వస్తువులు కళ్లముందే బూడిద కావడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.10 లక్షల మేర ఆస్తినష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు.పేలని సిలిండర్.. తప్పిన పెను ముప్పుఇంట్లో గ్యాస్ సిలిండర్ ఉండటంతో మంటలు చెలరేగిన సమయంలో గ్రామస్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సిలిండర్ పేలి ఉంటే భారీ ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉండేదని స్థానికులు తెలిపారు. అదృష్టవశాత్తూ సిలిండర్ పేలకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.గ్రామస్థుల సహాయక చర్యలుమంటలు చెలరేగిన విషయం గుర్తించిన గ్రామస్థులు వెంటనే అక్కడికి చేరుకుని నీటితో మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. అనంతరం కొల్లాపూర్ నుంచి వచ్చిన అగ్నిమాపక సిబ్బంది టలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్సైసమాచారం అందుకున్న చిన్నంబావి ఎస్సై రామన్‌గౌడ్ ఘటనాస్థలాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులను విచారించి ప్రమాదానికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగానే అగ్నిప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధిత కుటుంబానికి సర్పంచ్ పరామర్శ వెంకట్ రెడ్డి ప్రమాద విషయం తెలుసుకున్న గూడెం గ్రామ సర్పంచ్ కొత్త వెంకట్ రెడ్డి వనపర్తి ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న బిచ్చన్నను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి పరిస్థితిని అడిగి తెలుసుకుని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో మాజీ జెడ్పిటిసి కే సి రెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి పరామర్శించారు ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి తక్షణమే ఆర్థిక సాయం అందించాలని గ్రామస్థులు కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శోభ, గ్రామస్తులు రాఘవేంద్రశెట్టి, మాధురి, చిన్న కురుమయ్య, రొడ్డ వెంకటస్వామి, రంగన్న, పెద్ద కురుమయ్య, పెద్ద నాగశేషు, ఏడో వార్డు సభ్యురాలు మేకల ఈశ్వరమ్మ, శేర్‌పల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్పంచుల సమస్యలు పరిష్కరించాలి.. గ్రామాల అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి


20 మండలాల సర్పంచుల గళం ఒకటైంది.. కలెక్టర్‌కు వినతి పత్రం పెండింగ్ గౌరవ వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఆదేశాలు.. సర్పంచులకు రూ.25 వేల గౌరవ వేతనం పెంచాలని డిమాండ్





సింగరేణి, సెప్టెంబర్ 9(అక్షర ఆయుధం న్యూస్):ఖమ్మం జిల్లాలో గ్రామ పంచాయతీల అభివృద్ధి, సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో 20 మండలాలకు చెందిన సర్పంచులు ఏకమయ్యారు. జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు అబ్బూరి నరహరి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న సర్పంచులు జిల్లా కలెక్టర్‌కు వివిధ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు.అదేవిధంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజను కలిసి సర్పంచుల సమస్యలను వివరించి మరో వినతి పత్రాన్ని అందజేశారు. సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు సావధానంగా విని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి
సర్పంచులకు పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనాలను తక్షణమే విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత డీపీఓతో మాట్లాడి ఆదేశాలు జారీ చేసినట్లు సర్పంచుల సంఘం నాయకులు తెలిపారు. ఇకపై ప్రతి నెల సర్పంచుల గౌరవ వేతనం వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.
అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయాలి గ్రామ పంచాయతీల్లో తీర్మానాలు చేసి, అభివృద్ధి పనులు పూర్తి చేసి ఎంబీలు అయినప్పటికీ నిధులు విడుదల కాకపోవడంతో సర్పంచులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎంబీలు పూర్తయిన అభివృద్ధి పనులకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు.అదేవిధంగా స్టేట్ ఫైనాన్స్ కమిషన్ నిధులతో పాటు రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులను కూడా వెంటనే మంజూరు చేసి గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఆటంకం లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచుల గౌరవ వేతనం రూ.25 వేలకు పెంచాలి సర్పంచుల గౌరవ వేతనాన్ని రూ.25 వేలకు పెంచాలని, ప్రతి నెల క్రమం తప్పకుండా వారి ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామా అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్న సర్పంచులకు తగిన గౌరవం, ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్పంచులకు ఓటు హక్కు కల్పించాలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్పంచులకు కూడా ఓటు హక్కు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామీణ ప్రజా ప్రతినిధులుగా ఉన్న సర్పంచులకు ప్రజాస్వామ్య ప్రక్రియలో తగిన ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.
మేజర్, మైనర్ పంచాయతీలకు ప్రత్యేక నిధులు ఇవ్వాలి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు మేజర్ గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షలు, మైనర్ గ్రామ పంచాయతీలకు రూ.5 లక్షల చొప్పున ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని సర్పంచులు కోరారు. ఈ నిధులతో గ్రామాల్లో అత్యవసర మౌలిక వసతుల పనులు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఉపసర్పంచుల సమస్యలపైనా ఫిర్యాదు కొన్ని గ్రామాల్లో ఉపసర్పంచులు నోటిఫైల్‌లో సంతకాలు పెట్టకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని సర్పంచులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ పంచాయతీల పాలన సజావుగా సాగేందుకు ఇలాంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. *కాళోజీకి ఘన నివాళి వినతి కార్యక్రమం అనంతరం ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా సర్పంచుల సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రజల పక్షాన నిలిచి, అన్యాయంపై అక్షరాన్ని ఆయుధంగా మలిచిన కాళోజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పరిధిలోని వివిధ మండలాల చెందిన సర్పంచులు, సర్పంచుల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కరోలిన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్టీఐ ప్రచార సమితి ప్రతినిధులు



దేవరకొండ సెప్టెంబర్ 9 (అక్షర ఆయుధం న్యూస్) : దేవరకొండకు నూతనంగా విచ్చేసిన సబ్ కలెక్టర్ కరోలిన్ గారిని ఆర్టీఐ ప్రచార సమితి ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆర్టీఐ ప్రచార సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాట్రావత్ రాజు నాయక్ మాట్లాడుతూ, దేవరకొండ ప్రాంతంలో ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు తమ హక్కులపై అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ పాలనలో పారదర్శకత పెంపొందించేందుకు ఆర్టీఐ ప్రచార సమితి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.నూతన సబ్ కలెక్టర్ కరోలిన్ ఆధ్వర్యంలో దేవరకొండ డివిజన్ మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందాలని సమితి నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీఐ ప్రచార సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేష్ నాయక్, సీనియర్ సలహాదారుడు లక్ష్మీనారాయణ, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నారమోని హరీష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఏనుగుల వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి రామావత్ రమేష్ నాయక్ పాల్గొన్నారు.

కుక్కునూరులో జాతీయ పోషకాహార మాసోత్సవాలు ప్రారంభం



అక్షర ఆయుధం సెప్టెంబర్: 9 రిపోర్టర్(బుయ్యన శ్రీను)9వ జాతీయ పోషకాహార మాసోత్సవాలను ప్రాజెక్టు స్థాయిలో బుధవారం కుక్కునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభించారు. సీడీపీఓ అనంతలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్లు, కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ ఏడాది ‘మన అంగన్‌వాడీ–మన బాధ్యత’ అనే ప్రధాన సందేశంతో నెలరోజుల పాటు పోషకాహారంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా సీడీపీఓ అనంతలక్ష్మి మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, మహిళలు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. స్థానికంగా లభించే కూరగాయలు, ఆకుకూరలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, పండ్లు, గుడ్లు తదితరాలను ఆహారంలో భాగంగా చేసుకోవడం ద్వారా పోషకాహార లోపాన్ని నివారించవచ్చన్నారు. ఆహారంలో వైవిధ్యంతో పాటు తగినంత ప్రోటీన్ తీసుకోవాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించాలని అంగన్‌వాడీ సిబ్బందికి సూచించారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందించే వేడి వండిన భోజనంలో పోషక విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని, చిరుధాన్యాలు, పప్పులు, కాలానుగుణ కూరగాయలను మెనూలో చేర్చడం ద్వారా పిల్లలకు సమతుల్య ఆహారం అందేలా చూడాలని అన్నారు. కేంద్రాల్లో భోజన మెనూ వివరాలను అందుబాటులో ఉంచి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.అంగన్‌వాడీ కేంద్రాలపై సమాజానికి కూడా బాధ్యత ఉందని, తల్లిదండ్రులు, పంచాయతీ ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాలు, అంగన్‌వాడీ మేనేజ్‌మెంట్ కమిటీలు కేంద్రాల సేవలను పర్యవేక్షించడంలో భాగస్వాములు కావాలని సూచించారు. పిల్లల పోషణతో పాటు వారి సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లల్లో వయస్సుకు అనుగుణంగా ఎదుగుదలను పర్యవేక్షించడం, తల్లిదండ్రులకు అవసరమైన సూచనలు అందించడం, చిన్నారుల ప్రాథమిక విద్య, సంరక్షణపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.ప్రధానమంత్రి మాతృ వందన యోజన పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అర్హులైన గర్భిణులు, బాలింతలకు పథకం ప్రయోజనాలు అందేలా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. రక్తహీనత నివారణ, తల్లిపాల ప్రాధాన్యత, పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యం, పోషణ వాటికల వినియోగం వంటి అంశాలపై కూడా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతి కుటుంబం పోషక విలువలతో కూడిన సమతుల్య ఆహారం తీసుకునేలా ప్రజలను చైతన్యపరచాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్లు రుక్మిణి, మయూరి, లక్ష్మీకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల అరెస్టు అక్రమం, అన్యాయం... మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా



నంద్యాల ఆగస్టు 9 (అక్షర ఆయుధం న్యూస్) తీవ్ర ఆగ్రహం ఐ టీవీ న్యూస్ జర్నలిస్టులు నాగచంద్రుడు, సురేష్‌లను అర్ధరాత్రి వేళ అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడాన్ని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా తీవ్రంగా ఖండించారు. బాధిత జర్నలిస్టుల కుటుంబాలను పరామర్శించి, వైఎస్సార్‌సీపీ తరఫున పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ నేతల అప్రజాస్వామిక చర్యలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు:రాజకీయ ఒత్తిళ్లతో అర్ధరాత్రి దాడులు... ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభమైన జర్నలిస్ట్ లపై రాజకీయ నాయకుల ఒత్తిడితో పోలీసులు అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఇళ్ల తలుపులు బద్దలు కొట్టే విధంగా భయాందోళనలు సృష్టించి అరెస్టు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. అరెస్టు చేయడానికి జర్నలిస్టులేమైనా ఉగ్రవాదులా?, దేశద్రోహులా? అని ప్రశ్నించారు.మంత్రి ఫరూక్ తనయులపై ఐ టీవీలో వచ్చిన ‘లోగుట్టు’ కథనంలో ఉన్న విషయాలు నిజాలు కావా? అని ప్రశ్నించారు. అధికారిక సమావేశాల్లో మంత్రి కుమారులు పాల్గొంటున్నారనడానికి ఆధారాలు ఉన్నాయని, ప్రజాప్రతినిధులపై వార్తలు రాయడం జర్నలిస్టుల బాధ్యత అని స్పష్టం చేశారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలే తప్ప, కిడ్నాప్ చేసినట్లు ఎత్తుకెళ్లడం సరికాదన్నారు.ప్రశ్నించే గొంతులను నొక్కేస్తున్న కూటమి ప్రభుత్వం.. కూటమి పాలనలో ప్రశ్నించే ప్రతి ఒక్క గొంతును నొక్కి పెట్టడం సరికాదన్నారు విమర్శించారు. వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కార్యకర్తలను, విలేకరులను వరుసగా వేధిస్తున్నారని.. ఆళ్లగడ్డలో రమణ, నంద్యాలలో జాకీర్ వంటి జర్నలిస్టులపై గతంలో జరిగిన దాడులను ఈ సందర్భంగా గుర్తుచేశారు.పోలీసులుతంత్రంగా వ్యవహరించకుండా ప్రభుత్వ తొత్తులుగా మారి పావులుగా ఉపయోగపడటం సిగ్గుచేటన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో చూపని కుడును, జర్నలిస్టులను వేధించడంలో చూపడం దారుణమని, పోలీసు వ్యవస్థ తమ స్వతంత్రతను కోల్పోవడం శోచనీయమని పే ర్కొన్నారు. జర్నలిస్టులపై వేధింపులు ఆపి, వెంటనే వారిపై మోపిన అక్రమకేసులను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలోనే ప్రజలే ఈ అరాచక పాలనకు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలు హేమలతకు ఘన సన్మానం

తుంగూర్‌లో విద్యార్థులకు ఉచిత దుస్తులు, బూట్ల పంపిణీ





అక్షర ఆయుధం న్యూస్: 09 సెప్టెంబర్, బీర్పూర్ వార్త విశ్లేషణ : భావి భారత పౌరులను తీర్చిదిద్దే గురుతర బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ జగిత్యాల జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన తుంగూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమలత గ్రామానికే గర్వకారణమని స్థానిక సర్పంచ్ అర్షకోట రాజగోపాల్ రావు కొనియాడారు.స్థానిక ప్రాథమిక పాఠశాలలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, ఉపాధ్యాయ బృందం సంయుక్త ఆధ్వర్యంలో ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం ప్రభుత్వం మంజూరు చేసిన ఉచిత దుస్తులు, నాణ్యమైన బూట్లను విద్యార్థులకు ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ అర్షకోట రాజగోపాల్ రావు మాట్లాడుతూ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, ప్రధానోపాధ్యాయురాలు హేమలత నిబద్ధతతో పనిచేస్తూ పాఠశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నారని ప్రశంసించారు.పాఠశాల మౌలిక వసతుల కల్పనకు గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.అనంతరం గ్రామ పంచాయతీ మూడో వార్డు సభ్యుడు మ్యాడ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తూ ఉచిత దుస్తులు, బూట్లు అందించడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అర్షకోట రాజగోపాల్ రావుతో పాటు ఉపసర్పంచ్ శీలం లింగన్న, మూడో వార్డు సభ్యుడు మ్యాడ శ్రీనివాస్, ఏడో వార్డు సభ్యుడు బండారి తిరుపతి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కౌకుంట్లలో ఘనంగా గ్రామ సభ

ఉపాధి హామీ పనుల గుర్తింపుతో పాటు గ్రామాభివృద్ధిపై విస్తృత చర్చ..



అక్షర ఆయుధం, చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 09 : కౌకుంట్ల గ్రామ పంచాయతీ భవనం వద్ద బుధవారం గ్రామ సభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2026–2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పథకం కింద గ్రామంలో చేపట్టాల్సిన పనులపై అధికారులు, గ్రామ ప్రజలతో విస్తృతంగా చర్చించారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన పనులను గుర్తించడంతో పాటు, ప్రజల అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై కూడా గ్రామ సభలో చర్చించారు. గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ గ్రామ సభకు మండల పంచాయతీ అధికారి విట్టలేశ్వర్ , మండల ఉపాధి హామీ సాంకేతిక సహాయకుడు నాగేశ్వర్ రావు హాజరై ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులు, వాటి విధివిధానాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి. మల్లారెడ్డి, ఉప సర్పంచ్, పాలకమండలి సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, రైతులు, ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలు, మహిళా సంఘాల అధ్యక్షులు, సభ్యులు, యువజన సంఘాల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎం కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



అక్షర ఆయుధం సెప్టెంబర్ 10 వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల న్యూస్ ప్రతినిధి) ఆత్మకూర్ బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ నాయకులు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు సమర్పించారు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారిపై షాద్నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మాజి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు చావు కోరుతూ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోని కేసు నమోదు చేయాలనీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతరం మండల కమిటీ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ మీయొక్క ముఖ్యమంత్రి కి చేతనైతే మంచి చేయమని చెప్పండి అంతేగాని తెలంగాణ రాష్ట్ర సాధకుడు అయినా కేసీఆర్ను ఈ విధంగా కించపరిచే విధంగా మాట్లాడితే తగిన బుద్ధి చెబుతాము అని ఖబడ్దార్ రేవంత్ రెడ్డి నీకు పరిపాలన చేతకాక మీ ఎమ్మెల్యేల దగ్గర దారుణంగా తిట్టిస్తావా అంటూ మీడియా ముందు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల పార్టీ అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేష్,మాజీ సింగిల్ ఉన్న డైరెక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ అల్లి శంకరమ్మ బాలరాజ్, మాజీ కౌన్సిలర్లు చెన్నయ్య, మండ్ల రామకృష్ణ, తపస్సుమ్ మోషిన్, మాజీ కో ఆప్షన్ సభ్యులు, బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం!



అక్షర ఆయుధం న్యూస్ ప్రతినిధి పి శ్రీరాములు పూతలపట్టు నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 9 శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించడమే మన ప్రభుత్వ లక్ష్యం. ఇందులో భాగంగా ఈరోజు కాణిపాక ఆలయ సముదాయంలో బ్రహ్మోత్సవాల ముందస్తు ఏర్పాట్లపై జిల్లా అధికారులతో కలిసి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమీక్షా సమావేశంలో పూతలపట్టు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీ మోహన్ గారితో పాటు చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, IAS గారు మరియు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్(SP) తుషార్ డూడి, IPS గారు పాల్గొని అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

ముందస్తు నాయకుల అరెస్టు



పెద్దవంగర,మహబూబాబాద్ జిల్లా,సెప్టెంబర్09 (అక్షర ఆయుధం):పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో నాయకులను బుధవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు.అక్రమ అరెస్టులతో తమ పోరాటాలను ఆపలేరని హెచ్చరించారు.అక్రమ అరెస్టులో గంట్లకుంట మాజీ సర్పంచ్ భాస్కరరావు, ఉప్పరగూడెం మాజీ సర్పంచ్ భర్త దుంపల సమ్మయ్య కాన్వాయ్ గూడెం సర్పంచ్ హరీష్ యాదవ్ ఉన్నారు.

AR STUDIOS
AKHILESH REDDY STUDIOS
CREATIVE MEDIA & DIGITAL SOLUTIONS

వనపర్తి జిల్లా సర్పంచ్ ల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు



(అక్షర ఆయుధం సెప్టెంబర్ 10 వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల రిపోర్టర్) జిల్లా లోని సర్పంచ్ల యొక్క సమస్యలను పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని ఉప సర్పంచ్ల యొక్క చెక్ పవర్ రద్దు చేయాలని సర్పంచ్ల గౌరవ వేతనం విడుదల చేయాలని, సర్పంచ్ వివిధ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జిల్లా సర్పంచుల సంఘం తరఫు నుండి కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

గర్భిణీ మహిళలకు ఘనంగా సామూహిక శ్రీమంతం

- మహిళలకు గౌరవం ఇవ్వడం భారతీయ సంస్కృతిలో భాగం - ఉప సర్పంచ్ కన్నెదారి రమేష్



అక్షర ఆయుధం ప్రతినిధి శ్రీనివాసరావు బూర్గంపాడు సెప్టెంబర్ 9 మహిళలకు గౌరవం ఇవ్వడం భారతీయ సంస్కృతిలో భాగం అని సారపాక ఉపసర్పంచ్ కన్నెదారి రమేష్ అన్నారు.సారపాక లో గర్భిణీ మహిళలకు సామూహిక శ్రీమంత కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ కన్నెదారి రమేష్, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, వార్డు సభ్యురాలు నవశ్రీ పాల్గొని గర్భిణీ మహిళలను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి పండ్లు, గాజులు, పూలు, వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీమంతం వంటి సంప్రదాయ కార్యక్రమాలు గర్భిణీ మహిళల్లో ఆనందం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు. గర్భిణీలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం వలన అన్ని రకాల పౌష్టిక ఆహారం అందించిన వారమవుతామని అన్నారు. క్రమం తప్పకుండా ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారాలను గర్భిణీలు తీసుకోవాలని సూచించారు.గర్భిణీలకు అందుతున్న పోషకాహారం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అంగన్వాడీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీలు ,పిల్లలు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య స్కూల్ లో ఘనంగా అకాడమిక్ ఎక్సలెన్స్ ప్రోగ్రామ్



బొమ్మిలి (అక్షర ఆయుధం ప్రతినిధి సతీష్)శ్రీ చైతన్య స్కూల్ లోఘనంగా అకాడమిక్ ఎక్సలెన్స్ ప్రోగ్రామ్ (AE Program)పై పేరెంట్–టీచర్ ఇంటరాక్షన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రీజినల్ ఇన్‌చార్జ్ వి. శ్రీనివాసరావు హాజరయ్యారు. అలాగే హైస్కూల్, ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్లు, ప్రిన్సిపాల్స్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు హాజరై తమ ఆసక్తిని కనబరిచారు.

ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడం, వారి ప్రతిభను వెలికితీయడం, పోటీ పరీక్షలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడం వంటి లక్ష్యాలతో రూపొందించిన అకాడమిక్ ఎక్సలెన్స్ ప్రోగ్రామ్ గురించి తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించారు. ప్రోగ్రామ్‌లోని పాఠ్యాంశాలు, ప్రత్యేక బోధన విధానం, విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను వివరించారు.తల్లిదండ్రులు కార్యక్రమంపై తమ అభిప్రాయాలను, సూచనలను తెలియజేస్తూ అకాడమిక్ ఎక్సలెన్స్ ప్రోగ్రామ్ విద్యార్థుల భవిష్యత్ విద్యాభివృద్ధికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.తల్లిదండ్రులు–ఉపాధ్యాయులు–పాఠశాల యాజమాన్యం సమన్వయంతో విద్యార్థులను విద్యాపరంగా ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.



ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయం – స్పోర్ట్స్ మీట్ – 2026.

తొలి ఏపీ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ మీట్–2026 : 338 పతకాలతో విశాఖ రేంజ్ చారిత్రాత్మక విజయం ఓవరాల్ ఛాంపియన్‌గా అవతరణ




అక్షర ఆయుధం న్యూస్ 9 సెప్టెంబర్ 2026 : (రిపోర్టర్ జి రాంబాబు) ఉమ్మడి విశాఖ. వార్త విశ్లేషణ : ఉమ్మడి విశాఖ విశాఖపట్నం, సెప్టెంబర్ 9: గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ మరియు మంగళగిరిలోని 6వ బెటాలియన్‌లో సెప్టెంబర్ 1 నుంచి 4వ తేదీ వరకు నిర్వహించిన తొలి 'ఏపీ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్–2026' పోటీల్లో విశాఖ రేంజ్ పోలీసులు అద్వితీయ ప్రతిభ కనబరిచి సమష్టిగా ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 15 విభాగాల నుంచి సుమారు 1,900 మంది పోలీసు అధికారులు, క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో విశాఖ రేంజ్ పరిధిలోని జిల్లాలు, కమిషనరేట్ మొత్తం 338 పతకాలు (197 స్వర్ణాలు, 82 రజతాలు, 59 కాంస్యాలు) సాధించి రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నిలిచాయి. ఈ వివరాలను విశాఖపట్నం రేంజ్ ఐజీ శ్రీ గోపినాథ్ జట్టి, ఐపీఎస్ మరియు విశాఖ రేంజ్ జిల్లాల ఎస్పీలు బుధవారం విశాఖపట్నం రేంజ్ ఐజీ కార్యాలయంలో సంయుక్తంగా వెల్లడించారు.విశాఖ రేంజ్ జిల్లాల వారీగా పతకాల వివరాలు : తొలి 'ఏపీ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్–2026' పోటీల్లో విశాఖ రేంజ్ పరిధిలోని జిల్లాలు, నగర పోలీసు విభాగాలు అద్భుత ప్రదర్శన కనబరిచి మొత్తం 338 పతకాలు (197 స్వర్ణాలు, 82 రజతాలు, 59 కాంస్యాలు) సాధించాయి. ఇందులో అత్యధికంగా విశాఖపట్నం సిటీ విభాగం 70 స్వర్ణాలు, 22 రజతాలు, 17 కాంస్యాలతో మొత్తం 109 పతకాలు కైవసం చేసుకుని అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానాల్లో విజయనగరం జిల్లా 39 స్వర్ణాలు, 21 రజతాలు, 14 కాంస్యాలతో మొత్తం 74 పతకాలు; అనకాపల్లి జిల్లా 44 స్వర్ణాలు, 18 రజతాలు, 8 కాంస్యాలతో మొత్తం 70 పతకాలు సాధించి మెరిశాయి. అలాగే శ్రీకాకుళం జిల్లా 18 స్వర్ణాలు, 9 రజతాలు, 6 కాంస్యాలతో 33 పతకాలు; పార్వతీపురం మన్యం జిల్లా 14 స్వర్ణాలు, 9 రజతాలు, 9 కాంస్యాలతో 32 పతకాలు మరియు అల్లూరి సీతారామరాజు జిల్లా 12 స్వర్ణాలు, 3 రజతాలు, 5 కాంస్యాలతో 20 పతకాలను సొంతం చేసుకుని విశాఖ రేంజ్ ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను దక్కించుకోవడంలో కీలక పాత్ర పోషించాయి.

అనకాపల్లి జిల్లా పోలీసుల ప్రత్యేక ప్రతిభ : అనకాపల్లి జిల్లా పోలీసు క్రీడాకారులు రికార్డు స్థాయిలో 70 పతకాలు (44 స్వర్ణాలు, 18 రజతాలు, 8 కాంస్యాలు) సాధించి రేంజ్ విజయానికి బలమైన వెన్నుదన్నుగా నిలిచారు.ఆర్.ఐ. ఎల్.మన్మధరావు: విశాఖపట్నం రేంజ్ టీమ్ కెప్టెన్‌గా జట్టును ముందుండి నడిపించడంతో పాటు ఫుట్‌బాల్, కో-కో, క్రికెట్ విభాగాల్లో 3 స్వర్ణ పతకాలను గెలుచుకున్నారు. మహిళా సిబ్బంది అసమాన ప్రతిభ: డబ్ల్యూపీసీ వి.విజయ (నెం.2609): 4x400 మీ., 5000 మీ., 1500 మీ., 800 మీ. పరుగు పందెం, కో-కో విభాగాల్లో ఏకంగా 5 స్వర్ణాలు సాధించారు.డబ్ల్యూపీసీ కె.విజయలక్ష్మి (నెం.2992): 400 మీ. హర్డిల్స్, 4x100, 4x400 రిలే, కో-కో, కబడ్డీ, బాక్సింగ్ పోటీలలో 6 స్వర్ణాలు, 3 రజతాలు, 1 కాంస్యం కైవసం చేసుకున్నారు.డబ్ల్యూపీసీ ఎల్.పావని కుమారి (నెం.2993): హైజంప్, 100 మీ. హర్డిల్స్, రిలే, లాంగ్ జంప్, కో-కో, కబడ్డీలలో 7 స్వర్ణాలు, 1 రజతం, 2 కాంస్యాలు దక్కించుకున్నారు.డబ్ల్యూపీసీ ఎం.నిర్మల (నెం.1816): యోగా, హ్యాండ్‌బాల్ విభాగాల్లో 2 స్వర్ణాలు, 3 రజతాలు సాధించారు.డబ్ల్యూపీసీ డి.రంజని (నెం.3593): వాలీబాల్ కబడ్డీ విభాగాల్లో 2 స్వర్ణాలు, హ్యాండ్‌బాల్, బాక్సింగ్ విభాగాల్లో 2 రజతాలు సాధించారు.డబ్ల్యూహెచ్‌సీ డి.లలిత (నెం.83): వెయిట్ లిఫ్టింగ్‌లో స్వర్ణంతో పాటు బాక్సింగ్, హ్యాండ్‌బాల్, కబడ్డీ, షటిల్ విభాగాల్లో విశేష ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు.పురుషుల విభాగం: హెడ్ కానిస్టేబుల్ జి.మధుబాబు (నెం.1465): స్విమ్మింగ్‌లో 3 స్వర్ణాలు, 1 రజతం సాధించారు.పీసీ జి.శ్రీనివాసరావు (నెం.1958): బాడీబిల్డింగ్‌లో 2 స్వర్ణాలు గెలుచుకోగా; వాలీబాల్, హాకీ, ఫుట్‌బాల్ జట్లలో పలువురు కానిస్టేబుళ్లు స్వర్ణ పతకాలను అందించారు.క్రీడాస్ఫూర్తే పోలీసులకు నిజమైన బలం: ఐజీ గోపినాథ్ జట్టి, ఐపీఎస్ ఈ సందర్భంగా రేంజ్ ఐజీ గోపినాథ్ జట్టి మాట్లాడుతూ—— "గెలుపు స్ఫూర్తినిస్తే, ఓటమి కొత్త అనుభవాన్ని నేర్పుతుంది. రెండింటినీ సమానంగా స్వీకరించడమే నిజమైన క్రీడాస్ఫూర్తి. పతకాలు రాని వారు నిరుత్సాహపడకుండా మరింత పట్టుదలతో సాధన చేయాలి. పోలీసుశాఖలో హోదాలు, ప్రాంతాలు వేరైనా మనమంతా ఒకే కుటుంబం. సమష్టి కృషితో పనిచేసినప్పుడే సమాజానికి అత్యుత్తమ రక్షణ, సేవలందించగలుగుతాం."

మారుతున్న నేరాల శైలిని అడ్డుకోవడానికి శారీరక దారుఢ్యంతో పాటు మానసిక దృఢత్వం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ క్రీడలను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ప్రత్యేకించి మహిళా సిబ్బంది మైదానంలో చూపిన అంకితభావం, ప్రతిభ అభినందనీయమని కొనియాడారు. త్వరలో జరగనున్న ఆల్ ఇండియా పోలీస్ గేమ్స్‌లోనూ సత్తా చాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, విశాఖ రేంజ్‌కు ఖ్యాతి తేవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పతకాలు సాధించిన క్రీడాకారులు, సిబ్బందిని ఐజీ గోపినాథ్ జట్టి, అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, విజయనగరం జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి మరియు శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర్ రెడ్డిలతో పాటు ఇతర పోలీస్ అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.రేంజ్ పోలీస్ కార్యాలయం, విశాఖపట్నం.

అమాయకుల పాలిట శాపంగా మారుతున్న అక్రమ నిర్మాణాలు

-శేరిలింగంపల్లి డిప్యూటీ కమిషనర్‌కు మిద్దెల మల్లారెడ్డి ఫిర్యాదు



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 9 (అక్షర ఆయుధం న్యూస్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని శ్రీరామ్ నగర్ డివిజన్‌లో డీఎల్ఎఫ్ ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న ప్లాట్ నంబర్ 99/బి పక్కన నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణం జరుగుతోందని ఆరోపిస్తూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న మిద్దెల మల్లారెడ్డి శేరిలింగంపల్లి డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. తన ఫిర్యాదులో మల్లారెడ్డి పేర్కొన్న వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి.. సదరు భవనానికి మూడు అంతస్తులకు మాత్రమే అనుమతులు ఉన్నప్పటికీ, ఏడు అంతస్తుల వరకు నిర్మాణం చేపట్టినట్లు ఆరోపించారు. అంతేకాకుండా, ఒక్క ఇంచ్ కూడా సెట్‌బ్యాక్ లేకుండా, సెల్లార్‌తో సహా నిర్మాణం చేపట్టి, ప్రస్తుతం "హౌస్ ఫర్ సేల్" బోర్డు ఏర్పాటు చేసి విక్రయానికి సిద్ధం చేస్తున్నారని తెలిపారు. గతంలో ఈ నిర్మాణంపై పలుమార్లు ఫిర్యాదులు వచ్చినప్పటికీ నిర్మాణ పనులు కొనసాగడం ఆందోళన కలిగిస్తోందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనం అని అధికారులు గుర్తించి భవిష్యత్తులో కూల్చివేత చర్యలు చేపడితే, ముందుగా ఈ భవనాన్ని కొనుగోలు చేసిన అమాయక ప్రజలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని మల్లారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బిల్డర్లు మాత్రం డబ్బులు తీసుకొని తప్పించుకునే పరిస్థితి ఏర్పడుతుందని, ఇలాంటి ఘటనలకు అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. "భవనాన్ని సీజ్ చేసి విక్రయాలు, రిజిస్ట్రేషన్లను అడ్డుకోవాలి" సదరు నిర్మాణంపై సిఏంసి అధికారులు తక్షణమే క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించి, అక్రమాలు నిర్ధారణ అయితే భవనాన్ని సీజ్ చేయాలని మల్లారెడ్డి డిమాండ్ చేశారు. అలాగే నిబంధనలకు విరుద్ధమైన నిర్మాణానికి విద్యుత్, నీటి సౌకర్యాలు కల్పించకుండా సంబంధిత శాఖలకు సమాచారం ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా, సదరు భవనానికి ఎలాంటి రిజిస్ట్రేషన్లు జరగకుండా రిజిస్ట్రేషన్ శాఖకు అధికారికంగా సమాచారం అందించాలని, తద్వారా ప్రజలు మోసపోకుండా వారి ధన, మాన, ప్రాణాలను కాపాడాలని కోరారు. ఈ నిర్మాణానికి సంబంధించి ప్రవీణ్, కాసయ్య, సుధాకర్ పేర్లు ఫిర్యాదులో ప్రస్తావిస్తూ, సంబంధిత వ్యక్తులకు వెంటనే నోటీసులు జారీ చేసి, నిర్మాణంపై సమగ్ర విచారణ చేపట్టాలని మిద్దెల మల్లారెడ్డి అధికారులను కోరారు. అక్రమ నిర్మాణాలపై అధికారులు నిర్దక్ష్యం వహించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

అనారోగ్యంతో బాధపడుతున్న మున్సిపల్ డ్రైవర్‌కు రూ. 3 లక్షల సీఎం సహాయ నిధి అందజేత: ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చొరవతో ఆర్థిక భరోసా



అక్షర ఆయుధం న్యూస్: 09 సెప్టెంబర్, జగిత్యాల వార్త విశ్లేషణ : తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందుల్లో ఉన్న జగిత్యాల పురపాలక సంఘ డ్రైవర్ జుట్టు జగన్ కుటుంబానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కొండంత అండగా నిలిచారు.జగన్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటం, చికిత్సకు భారీగా ఖర్చవుతుండటాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే స్పందించి ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 3 లక్షల విలువైన ఆసుపత్రి చికిత్స రుణ హామీ పత్రాన్ని మంజూరు చేయించారు.అనంతరం హైదరాబాద్‌లో బాధితుడి కుటుంబ సభ్యులను స్వయంగా కలిసి ఈ సహాయ పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నిజమైన వరమని పేర్కొన్నారు.సరైన సమయంలో స్పందించి భారీ ఆసుపత్రి ఖర్చుల నుంచి తమ కుటుంబాన్ని ఆదుకున్న ఎమ్మెల్యేకు జగన్ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాళ్లధర్మారం మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలి పేద, మధ్య తరగతి ప్రజలను ధరల దోపిడీ నుండి ప్రభుత్వమే రక్షించాలి



అక్షర ఆయుధం న్యూస్ (రిపోర్టర్ కృష్ణ) సెప్టెంబర్ 9న రాయదుర్గం నియోజకవర్గం లో సిపిఐ నియోజవర్గం కార్యదర్శి నాగార్జున మాట్లాడుతూ ప్రజలపై ధరల భారాలను మోపుతున్న కేంద్ర, రాష్ట్ర పాలకుల విధానాలను వ్యతిరేకిస్తూ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా అనంతరం రాయదుర్గం తహసీల్దార్ కి వినతిపత్రం అందజేసినట్లు రాయదుర్గం నియోజకవర్గ కార్యదర్శి నాగార్జున తెలిపారు. ఈ మేరకు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి నాగార్జున మాట్లాడుతూ..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో 2014 నుంచి 2026 వరకు నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. ప్రజల ఆదాయాలకు మించి నిత్యావసరాల ధరలు పెరుగుతూ, పేద, కార్మిక, రైతు, చిరు వ్యాపారి, మధ్యతరగతి కుటుంబాలపై పెనుభారాన్ని మోపుతున్నాయి. బియ్యం, కందిపప్పు, మినపప్పు, పెసరపప్పు, శనగపప్పు వంటి పప్పుధాన్యాల ధరలు విపరీతంగా పెరిగాయి. వంట నూనె, పాలు, చక్కెర, ఉప్పు ధరలు సైతం మండిపోతున్నాయి. కూరగాయల ధరలు చూస్తే.. సామాన్యుడికి ప్రతిరోజూ ఒక కొత్త షాక్ ఎదురవుతోంది. ఇది సాధారణ ధరల పెరుగుదల కాదు. ప్రజల జీవనంపై జరుగుతున్న ఆర్థిక దాడి.ఒకవైపు వంటింట్లో మంటలు మండుతుంటే, మరోవైపు సామాన్యుడి జేబులో చిల్లిగవ్వ లేకుండా పోతోంది. కార్మికుడి కూలి పెరగడం లేదు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడం లేదు. బియ్యం కిలో ధర రూ. 73కు ఎగబాకడంతో సామాన్యుడి కుటుంబ బడ్జెట్ మరింత భారంగా మారింది.అందే సరుకు తక్కువ ధరకు అందడం లేదు. రైతు పొలంలో పంటకు తక్కువ ధర, మార్కెట్ లో వినియోగదారుడికి ఎక్కువ ధర, ఈ రెండు ధరల మధ్యలో దళారులు, నిల్వదారులు, కార్పొరేట్ వ్యాపార వర్గాల వ్యవస్థ బలపడుతోంది. రైతు శ్రమకు న్యాయం జరగాలన్నా, సామాన్యుడికి అందుబాటు ధరలు రావాలన్నా, నల్లబజారు, అక్రమ నిల్వలు, దళారీ దోపిడీపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల కూడా ప్రతి కుటుంబంపై అదనపు ఆర్థిక భారాన్ని మోపుతోంది. 2014 ఏప్రిల్ లో ఢిల్లీలో పెట్రోల్ ధర లీటరుకు రూ.72.26, డీజిల్ ధర రూ.55.49 ఉండగా, 2026 సెప్టెంబర్ లో ఢిల్లీలో పెట్రోల్ రూ.102.12, డీజిల్ రూ.95.20కు చేరాయి. ఇంధన ధరల పెరుగుదల కేవలం వాహనదారుల సమస్యగా పరిమితం కావడం లేదు. రవాణా ఖర్చులు, వ్యవసాయ పెట్టుబడులు పెరిగి చివరకు ప్రతి నిత్యావసర వస్తువుపై దాని ప్రభావం పడుతోంది. గ్యాస్ ధరలు ప్రతి వంటింటికీ భారంగా మారాయి.ఈ ధరల దోపిడీకి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. నల్లబజారు, అక్రమ నిల్వలు, కృత్రిమ కొరత, దళారీ వ్యవస్థను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి.ఈ నేపథ్యంలో నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని; బియ్యం, పప్పులు, వంటనూనెలు, పాలు, చక్కెర తదితర నిత్యావసర వస్తువులను చౌక ధరలకు ప్రజలకు అందించాలని; నల్లబజారు, అక్రమ నిల్వలు, కృత్రిమ కొరతను అరికట్టాలని; ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని; పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని; రైతులకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని; దళారీ వ్యవస్థ, నిల్వదారుల దోపిడీని అరికట్టాలని; ప్రజల కొనుగోలు శక్తిని పెంచాలని సీపీఐ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నది.ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఏఐవైఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కావలి కోట్రేష్, ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి తిప్పేస్వామి, రాయదుర్గం పట్టణ కార్యదర్శి రవీంద్రనాథ్, రాయదుర్గం సీపీఐ మండల ఇన్చార్జి దుర్గన్న, సీపీఐ నాయకులు అంజప్ప, అజయ్, మంజు, అశోక్, సిద్ధ, మరెన్న తదితరులు పాల్గొన్నారు.

నూతన సబ్‌స్టేషన్‌కు భూమిపూజకార్యక్రమంలోఇంచార్జ్,కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి


★గ్రామీణ ప్రగతికి మౌలిక వసతులే ప్రాణాధారం: టీడీపి ఇన్‌చార్జ్ & కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ★రైతాంగానికి నాణ్యమైన విద్యుత్.. లో-వోల్టేజ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం: ముక్కా సాయి వికాస్ రెడ్డి ★జనసంద్రమైనబాలిరెడ్డిపల్లి.. రూపానంద రెడ్డి, సాయి వికాస్



అక్షరఆయుధంన్యూస్, తిరుపతిజిల్లా,ఓబులవారిపల్లి, సెప్టెంబర్ 9(కె.శ్రీధర్): తిరుపతిజిల్లా,ఓబులవారిపల్లి మండలం, బాలిరెడ్డిపల్లి గ్రామం లోగ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని, మౌలిక వసతుల కల్పనకే తమ మొదటి ప్రాధాన్యత అని రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి స్పష్టం చేశారు. ఓబులవారిపల్లి మండలం బలిరెడ్డిపల్లి పంచాయతీలో నూతనంగా నిర్మించనున్న విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు మరియు ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి ఆయన బుధవారం పవిత్ర భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా బలిరెడ్డిపల్లి పరిసర ప్రాంతాల ప్రజలు, రైతులు, కూటమి కార్యకర్తలు ముక్కా రూపానంద రెడ్డికి, ముక్కా సాయి వికాస్ రెడ్డికి పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. రూపానంద రెడ్డి మాట్లాడుతూ.. నూతన సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడంతో బలిరెడ్డిపల్లి పంచాయతీతో పాటు చుట్టుపక్కల గ్రామాల విద్యుత్ సరఫరా వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. వ్యవసాయంపై ఆధారపడిన రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందుతుందని, గత కొంతకాలంగా వేధిస్తున్న లో-వోల్టేజ్ మరియు తరచూ వచ్చే విద్యుత్ అంతరాయాల సమస్యలకు ఇది శాశ్వత పరిష్కారంగా నిలుస్తుందని పేర్కొన్నారు.పనుల్లో నాణ్యత పాటించాలి భూమిపూజ అనంతరం విద్యుత్ శాఖ అధికారులతో రూపానంద రెడ్డి ప్రత్యేకంగా సమీక్షించారు. రైతులు, ప్రజల సౌకర్యార్థం సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా, నాణ్యతా ప్రమాణాలకు కట్టుబడి వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

తమ ప్రాంతంలో విద్యుత్ కష్టాలు తీర్చేందుకు చొరవ చూపిన ముక్కా రూపానంద రెడ్డి నాయకత్వంపై స్థానిక ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, ఎన్డీఏ (టీడీపీ, జనసేన, బీజేపీ) కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

నూతన వస్త్రాధారణ కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయకులు.



అక్షర ఆయుధం న్యూస్: 09-09-2026. రాయికోడ్ మండలం ప్రతినిధి. డి. పవన్ కుమార్ కర్చల్.)రాయికోడ్ మండలం పరిధిలోని కర్చల్ గ్రామానికి చెందిన, ముదిరాజ్ నిర్మల అంజయ్య దంపతుల కూతురు సాయి వర్షిణి కుమారుడు సాయి కుమార్ బుధవారం నాడు, నూతన వస్త్రాధారణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన, రాయికోడ్ వీరభద్రేశ్వర ఆలయం చైర్మన్, ప్రభాకర్ కులకర్ణి మరియు మాజీ ఎంపీపీ మందాపూర్ బస్వరాజ్ పాటిల్, మాజీ జడ్పీటీసీ సుభాష్ పటేల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, మాజీ యువత అధ్యక్షులు. అవుసలి ప్రభాకర్, మండల యువనాయకులు సింగీతం రఫీక్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహంకాళి, సింగీతం మాజీ సొసైటి డైరెక్టర్ శ్రీనివాస్ పటేల్, హస్నాబాద్ రవికుమార్, నాగేందర్ పాటిల్, కర్చల్ గ్రామ మాజీ ఎంపీటీసీ. గాజుల బాబు కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్, కర్చల్ గాజుల ఫణి రాజ్, బోగులంపల్లి ఎత్తిపోతల పథకం డైరెక్టర్. కర్చల్ ముదిరాజ్ క్రిష్ణ, కర్చల్ గ్రామ 7వ వార్డు మెంబర్ శ్రీకాంత్, గ్రామస్థులు, అహ్మద్, కప్పాలి అంజయ్య, అటెండర్ బాబు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం


-ఎంఈఓ శ్రీనివాస్, ఎమ్మార్వో వినోద్ కుమార్





పెద్దవంగర,మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్09 (అక్షర ఆయుధం) :వృత్తిరీత్యా అంకితభావంతో పనిచేస్తే తగిన గుర్తింపు ఉంటుందని ఎంఈవో బుధారపు. శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంఈఓ శ్రీనివాస్,ఎమ్మార్వో వినోద్ కుమార్ ఘనంగా సన్మానించి మాట్లాడారు.ఏ ఉద్యోగైనా వృత్తిరీత్యా పట్టుదలతో పనిచేస్తేనే తగిన గుర్తింపు ఉంటుందన్నారు.ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వినోద్ కుమార్, హెచ్ఎంలు విజయకుమార్, కళాధర్, లీలా శోభారాణి, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జనార్ధన స్వామి ఆలయంలో గురువారం హుండీ ఆదాయం లెక్కింపు





అక్షర ఆయుధం రిపోర్టర్ (పాక దుర్గ ప్రసాద్) ఆలమూరు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి ఆలయంలో గురువారం ఉదయం 10 గంటలకు హుండీ తెరిచి భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించనున్నట్లు ఈవో నరేంద్ర కుమార్, పాలకమండలి చైర్మన్ బైరిశెట్టి రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి తనిఖీదారుగా దేవాదాయ శాఖ అధికారి రాపాక బాలాజీ వరప్రసాదరావు వస్తారని తెలిపారు. గురువారం ఉదయం 10:00 కల్లా భక్తులు ఆలయానికి తరలివచ్చి హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనాలని ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు పిలుపునిచ్చారు.

AR STUDIOS
AKHILESH REDDY STUDIOS
CREATIVE MEDIA & DIGITAL SOLUTIONS

భీంగల్‌లో ఘనంగా తాతాయి పండుగ వేడుకలు





భీంగల్ అక్షర ఆయుధం దినపత్రిక సెప్టెంబర్9 రిపోర్టర్. నవీన్ మీసాల నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మున్సిపాలిటీ పురస్తు సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలుభీంగల్ పట్టణంలో పురస్తు సంఘం ఆధ్వర్యంలో తాతాయి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా సంఘ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తాతాయి పండుగను పురస్కరించుకుని ఆలయ ప్రాంగణాన్ని ప్రత్యేకంగా అలంకరించి, భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు తాతాయిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పండుగలో భాగంగా నిర్వహించిన కార్యక్రమాలతో పరిసర ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.పురస్తు సంఘం సభ్యులు మాట్లాడుతూ.. సాంప్రదాయాలు, ఆచారాలను కొనసాగిస్తూ ప్రతి సంవత్సరం తాతాయి పండుగను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత కూడా మన సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకుని భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు.పండుగ కార్యక్రమంలో పురస్తు సంఘం సభ్యులు, స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

తూర్పుపల్లెలో ఉచిత పశువైద్య శిబిరం పశువులకు వైద్య పరీక్షలు.. ఉచిత మందుల పంపిణీ



అన్నమయ్య జిల్లా కలికిరి మండలం(అక్షర ఆయుధం న్యూస్ రిపోర్టర్ జయకుమార్)పల్లవోలు, గుట్టపాలెం పశువైద్యశాలల్లో అధికారుల తనిఖీలు తూర్పుపల్లె గ్రామంలో పశువుల ఆరోగ్యం, గర్భకోశ వ్యాధుల నివారణకు ఉచిత పశువైద్య శిబిరాన్ని బుధవారం విజయవంతంగా నిర్వహించారు. మదనపల్లె పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డా. శ్రీనివాసుల నాయుడు పర్యవేక్షణలో శిబిరం కొనసాగింది.ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ అధికారులు, పశువైద్యులు రైతులకు పలు సేవలు అందించారు. సుమారు డెబ్భై ఐదు పశువులకు బాహ్య పరాన్నజీవుల నివారణ మందును పిచికారీ చేశారు. ఇరవై దూడలకు నట్టల నివారణ, ఎదుగుదలకు అవసరమైన మందులను పంపిణీ చేశారు. అలాగే పదిహేను పశువులకు గర్భకోశ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్స అందించారు.అనంతరం మదనపల్లె ఉపసంచాలకులు పల్లవోలు, గుట్టపాలెం గ్రామీణ పశువైద్యశాలలను సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు. పశువైద్యశాలల్లో అందుబాటులో ఉన్న ఔషధాల నిల్వలు, రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు జారీ చేస్తూ, రైతులకు మెరుగైన పశువైద్య సేవలు అందించి పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డా. కే. వెంకటముని నాయుడు సహాయ సంచాలకులు కలికిరి ప్రాంతీయ పశువైద్యశాల అధికారులు జగన్ మోహన్ రెడ్డి గిరినాథ్ రెడ్డి పశువైద్య సిబ్బంది ఇలియాజ్ మమత పవన్ అనిల్‌తో పాటు గ్రామానికి చెందిన పాడి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



చర్ల మండలం లో వైద్యుల కొరతను సంపూర్ణంగా పరిష్కరించాలి

లోక్ రక్షక్ పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యులు కొండా ప్రమోద్



అక్షర ఆయుధం న్యూస్"చర్ల మండల రిపోర్టర్ (సెప్టెంబర్ 9): చర్ల మండలంలో విద్య,వైద్యం,ఉద్యోగ రంగాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం లోక్ రక్షక్ పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు గత మూడు రోజులుగా సర్వే నిర్వహిస్తున్నట్లు లోక్ రక్షక్ పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యులు కొండా ప్రమోద్ తెలిపారు.

సర్వేలో భాగంగా లోక్ రక్షక్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు ఎస్.కే.భాషా ఆధ్వర్యంలో కొయ్యూరు,చర్ల, సత్యనారాయణపురం ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి,అక్కడి సమస్యలను ప్రజలు, వైద్య అధికారులు,సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కొండా ప్రమోద్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ ప్రజా సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నాయని విమర్శించారు.వైద్య రంగంలోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ లోక్ రక్షక్ పార్టీ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తోందని తెలిపారు.కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గత మూడు సంవత్సరాలుగా రావాల్సిన సుమారు రూ.5 లక్షల హెచ్‌డీఎస్ నిధులు పెండింగ్‌లో ఉన్నాయని కొండా ప్రమోద్ తెలిపారు. నిధులు అందకపోవడంతో వర్షాకాలంలో ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత కోసం వైద్యులు అదనపు ఆర్థిక భారాన్ని భరించాల్సి వస్తోందని పేర్కొన్నారు.ఆసుపత్రిలో ఇద్దరు ఎంబీబీఎస్ వైద్యులు అవసరం ఉండగా ప్రస్తుతం ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారని, తక్షణమే మరో వైద్యుడిని నియమించాలని డిమాండ్ చేశారు. ఆరుగురు ఏఎన్ఎంలు ఉండాల్సిన చోట ఒక్కరే ఉన్నారని,ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు.గతంలో ఐటీడీఏ ద్వారా మొబైల్ డాక్టర్ సేవలు అందుబాటులో ఉండటంతో మారుమూల గ్రామాల ప్రజలకు కూడా వైద్య సేవలు అందేవని తెలిపారు.ప్రస్తుతం ఆ సౌకర్యం లేకపోవడంతో గ్రామీణ,గిరిజన ప్రాంతాల ప్రజలు వైద్యానికి దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే మొబైల్ డాక్టర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు.అలాగే కొయ్యూరు ఆసుపత్రి ప్రాంగణంలో సీసీ రోడ్లు,భవనానికి అవసరమైన మెట్ల నిర్మాణం చేపట్టాలని కోరారు.చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో తగినన్ని ఓపీ గదులు లేకపోవడంతో ప్రజలు, వైద్య సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొండా ప్రమోద్ తెలిపారు.సమస్యను పరిష్కరించేందుకు అదనంగా మూడు ఓపీ గదులను తక్షణమే నిర్మించాలని డిమాండ్ చేశారు.సత్యనారాయణపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతం కనీసం ఒక్క ఎంబీబీఎస్ వైద్యుడు కూడా అందుబాటులో లేని పరిస్థితి ఉందని తెలిపారు.ఇద్దరు వైద్యులు ఉండాల్సి ఉండగా ఒకరు డిప్యూటేషన్‌పై వెళ్లారని, మరో మహిళా వైద్యురాలు ప్రసూతి సెలవులో ఉన్నారని పేర్కొన్నారు.దీంతో అత్యవసర వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే రోగులను మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఆసుపత్రికి రిఫర్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.వెంటనే డిప్యూటేషన్‌ను రద్దు చేసి,సత్యనారాయణపురం ఆసుపత్రిలో రెగ్యులర్ ఎంబీబీఎస్ వైద్యుడిని అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.ఆసుపత్రికి వెళ్లే మార్గంలో వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో చీకటిగా ఉంటుందని,అధికారులు స్పందించి ఆసుపత్రి రోడ్డులో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు.ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందుబాటులో ఉండేలా వైద్యులు,ఏఎన్ఎంల ఖాళీలను భర్తీ చేయడంతో పాటు ఆసుపత్రుల్లో మౌలిక వసతులను మెరుగుపరచాలని కొండా ప్రమోద్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో లోక్ రక్షక్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండా చరణ్,మండల నాయకురాలు సీహెచ్.సుజాత తదితరులు పాల్గొన్నారు.

నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం వేడుక.





(అక్షర ఆయుధం న్యూస్: 09-09-2026. రాయికోడ్ మండలం ప్రతినిధి. డి. పవన్ కుమార్ కర్చల్.) రాయికోడ్ మండల పరిధిలోని, కర్చల్ గ్రామానికి చెందిన కప్పాలి బసమ్మ అంజయ్య దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం వేడుకలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న, రాయికోడ్ వీరభద్రేశ్వర ఆలయం చైర్మన్, ప్రభాకర్ కులకర్ణి మరియు మాజీ ఎంపీపీ మందాపూర్ బస్వరాజ్ పాటిల్, మాజీ జడ్పీటీసీ సుభాష్ పటేల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, మాజీ యువత అధ్యక్షులు. అవుసలి ప్రభాకర్, మండల యువనాయకులు సింగీతం రఫీక్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహంకాళి, సింగీతం మాజీ సొసైటి డైరెక్టర్ శ్రీనివాస్ పటేల్ పాల్గొని, లబ్ధిదారుల కుటుంబానికి అభినందించారు. అనంతరం నూతన గృహాల్లోకి వెళ్లి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా, మండల నాయకులు మాట్లాడుతూ, గతంలో కూడా కాంగ్రెస్ పార్టీ హయాంలో అనేక కుటుంబాలకు ఇళ్ల నిర్మాణానికి అవకాశం కల్పించామని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇల్లు ఒక గొప్ప కల అని, ఆ కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మండలంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, కర్చల్ గ్రామ మాజీ ఎంపీటీసీ గాజుల బాబు కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్, కర్చల్ గాజుల ఫణి రాజ్, బొగులంపల్లి ఎత్తిపోతల పథకం డైరెక్టర్ కర్చల్ ముదిరాజ్ క్రిష్ణ, గ్రామస్థులు, అహ్మద్, కప్పాలి శివయ్య, అవుసలి గోపాల్, విశాల్, తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ యంగ్ లీడర్స్‌డైలాగ్ క్విజ్ పోటీలు



అక్షర ఆయుధం సెప్టెంబర్ 9: (మిర్యాలగూడ పి వెంకటయ్య) నల్లగొండ జిల్లా.భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మై భారత్ కేంద్రం నల్గొండ ద్వారా వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2027 జాతీయస్థాయి ఆన్‌లైన్ క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన అధికారి గౌతమ్ రెడ్డి తెలిపారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 15 నుంచి 29 ఏళ్ల మధ్య వయస్సు గల యువత ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు.2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో యువతను భాగస్వాములను చేయడం, రాజకీయ నేపథ్యం లేని ప్రతిభావంతులైన యువతను గుర్తించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. తెలుగు సహా 22 అధికారిక భాషల్లో క్విజ్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. క్విజ్, వ్యాసరచన, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ఐదు దశల ఎంపిక ప్రక్రియ ఉంటుందన్నారు. తుది విజేతలకు న్యూఢిల్లీలో జరిగే జాతీయస్థాయి డైలాగ్‌లో పాల్గొని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో దేశాభివృద్ధిపై తమ ఆలోచనలను వివరించే అవకాశం లభిస్తుందని చెప్పారు.ఆసక్తి ఉన్న యువత సెప్టెంబర్ 30, 2026లోపు ఉచితంగా రిజిస్టర్ చేసుకుని పోటీల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రమణారెడ్డి, నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నర్సింగ్ కోటయ్య, కొండనాయక్, బాబురావు, ప్రసాద్, వెంకటేష్, యూత్ వాలంటీర్ నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

gen: 2026-09-09 15:02:46

బిల్లులు చెల్లించకుండా అక్రమ అరెస్టుల పేరుతో వేధింపులు



హుజురాబాద్ 9(అక్షర ఆయుధం) లోనే.నరేష్..గత ప్రభుత్వంలో గ్రామాభివృద్ధి కోసం సర్పంచు నిధులతో చేసిన పనులకు బిల్లులు చెల్లించకుండా గత ప్రభుత్వం చేసిన విధంగా ఈ ప్రభుత్వం కూడా చేస్తుందని రంగాపూర్ మాజీ సర్పంచ్ బింగి. కరుణాకర్ అన్నారు. రంగాపూర్ మాజీ సర్పంచ్ బింగి కరుణాకర్ మాట్లాడుతూ ఎలక్షన్లకు ముందు సర్పంచులు ఇబ్బంది పడుతున్నారు వారి బిల్లులు గత ప్రభుత్వంలో ఇవ్వడం లేదు మా ప్రభుత్వం రాగానే మొత్తం మాజీ సర్పంచ్ల బిల్లులు పెండింగ్ లేకుండా చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు మాజీ సర్పంచ్లకు సంబంధించిన బిల్లులు చెల్లించకపోగా తరచు ముందస్తు అరెస్టుల పేరుతో ఇబ్బందులకు గురి చేయడం శోచనీయం రావలసిన బిల్లులు చెల్లించమంటే గత ప్రభుత్వంలో చేసిన బిల్లులు మేము ఎలా చెల్లిస్తామని మాట్లాడుతున్నారు గత ప్రభుత్వంలో చేసిన పనులను స్మశానవాటికలను గ్రామపంచాయతీ భవనాలను ఎందుకు వాడుకుంటున్నారనీ ఆయన అన్నారు

ఎంతోమంది మాజీ సర్పంచులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న ఈ ప్రభుత్వానికి కొంచమైనా చలనం లేకుండా పోయింది ఆత్మహత్యల చేసుకున్న కుటుంబాల ఉసురు తాకి ప్రభుత్వం మట్టి కొట్టుకుపోతుందని ఈ సందర్భంగా అన్నారు. తక్షణమే పాత బిల్లులు చెల్లించి మాజీ సర్పంచ్ల ప్రాణాలు కాపాడాలని ఆయన అన్నారు అరెస్ట్ అయిన వారిలో సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు ప్రతాపరెడ్డి నిరోషా కిరణ్ చేరాల మనోహర్ కన్నబోయిన తిరుమల తిరుపతి తదితరులు ఉన్నారు

తెలంగాణ మట్టి పరిమళం - కాళోజి



అక్షర ఆయుధం సెప్టెంబర్ 9 (మిర్యాలగూడ పి.వెంకటయ్య) నల్లగొండ జిల్లా.కాళోజీ స్ఫూర్తితో తెలంగాణ మాండలికానికి గౌరవం దక్కిందని, తెలంగాణ భాష, యాస, సంస్కృతి, సాహిత్య వైభవాన్ని ఘనంగా చాటి చెప్పిన తెలంగాణా మట్టి పరిమళం కాళోజీ అని కె.ఎన్.ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రదానాచార్రులు మల్లిరెడ్డి భీమార్జున రెడ్డి పేర్కొన్నారు. ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని కళాశాలలో నిర్వహించిన "తెలంగాణా భాషా దినోత్సవా" నికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ తెలంగాణ భాష ప్రత్యేకత, తెలంగాణ మాండలికంలోని మాధుర్యం, జానపద సాహిత్యంలో దాని ప్రాధాన్యతను ముందు తరాలకు అందించే బాధ్యత మనందరిదని సూచించారు. కాళోజీ నారాయణరావు తన రచనల ద్వారా సామాన్య ప్రజల జీవన విధానాన్ని, వారి భాషను, సమస్యలను సాహిత్యంలో ప్రతిబింబించి ప్రజలను చైతన్యవంతులను చేయడమేకాక , తెలంగాణ ప్రజల నిత్య జీవితంలో వినిపించే పదాలు, సామెతలు, పలుకుబడులు భాషకు తెలంగాణా మట్టి పరిమళాన్ని అద్ది ప్రత్యేకమైన గుర్తింపును అందించారని అన్నారు. కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులే వక్తలుగా మారి కాళోజి బాల్యం గురించి నరేందర్, విద్యాభ్యాసం పై వర్షిత, రాజకీయ జీవిత గురించి వంశీ, ఉద్యమాలు, రచనల గురించి సందీప్, సోమేశ్, రమ్య, రామకృష్ణ, శ్యాం మొదలైనవిద్యార్థులు ఉపన్యసించారు.ఈ కార్యక్రమంలో కళాశాల తెలుగు అధ్యాపకులు డా. లింగరాజు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బది పాల్గొన్నారు.

రోడ్డుపై మౌన దీక్ష.. ఉప సర్పంచ్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలింపు



చేగుంట, సెప్టెంబర్ 10 అక్షర ఆయుధం రిపోర్టర్ ఎర్రం రవీందర్ మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ చేపట్టిన మౌన దీక్షను పోలీసులు తొలగించారు.ఎలాంటి అనుమతి లేకుండా రోడ్డుపై దీక్ష చేపట్టడంతో ప్రజలకు, వాహనదారులకు అసౌకర్యం కలుగుతుందని పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న చేగుంట ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి సిబ్బందితో అక్కడికి చేరుకుని దీక్షను విరమింపజేశారు.రోడ్డుపై అనుమతి లేకుండా దీక్ష చేయడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని, ఇలాంటి కార్యక్రమాలకు ముందుగా అనుమతి తీసుకోవాలని సూచించారు. అనంతరం రఫీని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు డిమాండ్‌పై తన పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా రఫీ పేర్కొన్నారు.

కంచు మోజు రామ్మోహన్ రావు మాస్టర్ జన్మదిన సందర్భంగా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ గారి చేతులు మీదుగా కిట్స్‌పంపిణి



రామ్మోహనరావు మాస్టర్ గారి జన్మదినం సందర్భంగా ఈరోజు సాయంత్రం మన్యం జిల్లాలో ఉన్నపాఠశాల లకు స్టూడెంట్ కిట్స్, ముస్తాబు కిట్స్ గౌరవ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ బ్రహ్మాజీ గారి చేతులు మీదుగా విద్యార్థులకు అవసరమైన కిడ్స్ పంపిణీ చేయడం జరిగింది గౌరవ మండల విద్యాశాఖధికారులు జామి నారాయణ స్వామి , మజ్జి గౌరీశంకరరావు ఆధ్వర్యంలో అందించారు. రామ్మోహన్ రావు మాస్టర్ కొత్త ఇంటి వద్ద(SNM నగర్, విజరామరాజు గారి గెస్ట్ హౌస్ దగ్గర,శ్రీకాంత్ హోటల్ పక్కన ఈ కార్యక్రమం జరిగింది వివిధ పాఠశాల నుండి ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది కంచు మోజు రామ మోహన్ రావు మాస్టర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

అక్షర ఆయుధం న్యూస్ రిపోర్టర్ కాలిశెట్టి శంకర్రావు సెప్టెంబర్ 09 పార్వతిపురం మనం జిల్లా పార్వతీపురం మండలం బ్రహ్మశ్రీ కంచుమోజు




కంచు మోజు రామ్మోహన్ రావు మాస్టర్ జన్మదిన వేడుకలను ఆయన శిష్య బృందం ఘనంగా నిర్వహించింది.

ఈ సందర్భంగా శిష్యులు మాస్టర్‌కు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



అక్షర ఆయుధం న్యూస్ రిపోర్టర్ కాలిశెట్టి శంకర్రావు సెప్టెంబర్ తొమ్మిది పార్వతీపురం మనం జిల్లా కొమరాడ మండలంవిద్యార్థుల జీవితాల్లో స్ఫూర్తిదాయక గురువుగా నిలిచిన రామ్మోహన్ రావు మాస్టర్ అందించిన విద్యా సేవలను శిష్యులు కొనియాడారు. ఆయన మార్గదర్శకత్వం వల్ల అనేక మంది ఉన్నత స్థాయికి చేరుకున్నారని పేర్కొన్నారు.కార్యక్రమంలో కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య జన్మదిన వేడుకలను నిర్వహించారు. మాస్టర్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని శిష్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శిష్యులు, గ్రామ పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వినాయక చవితిలకుమండపాలకు ఆన్‌లైన్‌లోతప్పనిసరిగా అనుమతులు పొందాలి: అర్బన్ సీఐ దేవానంద్



అక్షర ఆయుధం న్యూస్ (రిపోర్టర్ కృష్ణ) సెప్టెంబర్ 9న సిఐ దేవనంద్ మాట్లాడుతూ రాయదుర్గం: అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణంలో వినాయక చవితి వేడుకల నేపథ్యంలో అర్బన్ సీఐ కె. దేవానంద్ మీడియాతో మాట్లాడారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు వినాయక మండపాల నిర్వాహకులు ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా అనుమతులు పొందాలని ఆయన సూచించారు.వినాయక మండపాల వద్ద 24 గంటలూ భద్రత ఉండేలా కనీసం ఒకరు కాపలాగా ఉండాలని ఆయన తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు, భక్తులు సమన్వయంతో పండుగను ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు.అదేవిధంగా, వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని పోలీసులు సూచించిన సమయపాలనకు అనుగుణంగా నిర్వహించాలని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.పట్టణంలోని బళ్లారి రోడ్, వినాయక సర్కిల్, లక్ష్మీ బజార్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు నిర్వాహకులు సహకరించాలని సీఐ దేవానంద్ సూచించారు.మండపాల వద్ద డీజేలు, అధిక శబ్దంతో కూడిన పాటలకు బదులుగా భక్తి గీతాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా దుశ్చర్యలకు పాల్పడినా లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తప్పవని అర్బన్ సీఐ కె. దేవానంద్ హెచ్చరించారు.వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

AR STUDIOS
AKHILESH REDDY STUDIOS
CREATIVE MEDIA & DIGITAL SOLUTIONS